## ఉపాధి హామీ కూలీల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



3లో.. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 19, ఏప్రిల్ 2025 16 పేజీలు


## చేతికచ్చిన పంటలు ఎండిపోతున్నాయి..

# కాపాడండి మహాప్రభో..

### వందలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు బీళ్లు బారుతున్నాయి..





2లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: పాలక ప్రభుత్వాలు ఎప్పుడు జై జవాన్.. జై కిసాన్ అంటునే సంబరపెడుతున్నాయి తప్ప.. అతివృష్టి, అనావృష్టిలతో సతమవుతున్న రైతులను ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం శాస్త్రీయ కోణంలో ముందు చూపుతో పొంచి ఉన్న పంటల నష్టాలను అరికట్టడంలో పూర్తిగా విఫలమవుతున్నారని సర్వత్ర రైతుల నుండి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో నోటికాడికి వచ్చిన వరి, మొక్కజొన్న పంటలు నీరు లేక బీళ్లు బారుతున్నాయని, రైతులు గగ్గోలు పెడుతున్న అధికార పార్టీ నేతల నుండి, ప్రతిపక్ష పార్టీ నేతల నుండి రైతులకు ఇంత వరకు అయ్యో పాపం ..

అన్న.. లింప్ సింపతేగానీ, కష్కేడు సాగునీరు తెచ్చిన పాపాన పోలేదు. చేప తలాపుకు నీరుపెట్టుకుని దూపకు ఎడ్చినట్లు.. లోయర్ మానేరు డ్యాం, మ్యానేర్ డ్యాం, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులలో కొంత మేరకు నీరు నిల్వ ఉన్నప్పటికి రాష్ట్ర అధికార యంత్రాంగం, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పంటలు ఎండిపోతున్నాయని రైతులు కంటతడి పెడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు ఉన్న సమయంలో డ్యాంలలో నీరు డెడ్ స్టోరేజ్‌కు చేరుకున్న నాయకులు రైతులకు అడగకకుండానే నీరు తీసుకువచ్చారు. ఆనాడు రాజకీయ నేతలు పంటలు కాపాడిన చరిత్ర వారిది. ఇప్పుడు ఎన్నికలు అయిపోగానే రైతుల మీద గెలిచిన నేతలకు, ఓడిన నేతలకు ఎందుకో ప్రేమ సన్నగిల్లిందో.. రాజకీయ పార్టీల నేతలు ఆత్మవలోకనం చేసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు ముంచుకస్తుండడంతో ప్రతిపక్ష పార్టీల నేతలు, అధికార పార్టీల నేతలు చెక్కుల పంపిణీ మొదలు, ప్రారంభోత్సవాల వరకు అధిపత్య పోరులో నువ్వా..



16లో..

## రైతు సంక్షేమానికి

# కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం**

**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, లంబాడీ తండా, నాంసానిపల్లి, ఓదెల మరియు జీలకుంట గ్రామాలలో సింగిల్ విండో మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారం భించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్మిన ధాన్యాన్ని రైస్ మిల్లుల ద్వారా ధాన్యా కటింగ్ ల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా తీసుకోవడం ..



**ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు**

**కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన ధాన్యపు రాశులు**

**దాదాపు వంద ఎకరాల్లో పంట నష్టం**

# వడగళ్ల బీభత్సం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అకాల వర్షంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యం కళ్ల ఎదుట చేతికందకుండా పోవడంతో పలువురు రైలులు దిగాలు చెందుతున్నారు. గంభీరావుపేట మండలంలో శుక్రవారం ఈదురుగాలులు, రాళ్లవాన బీభత్సం సృష్టించింది. మండల పరిధిలోని కొత్తపల్లి, రాజుపేటలో ఈదురు గాలులతో కురిసిన వడగళ్ల వానతో చేతికి వచ్చిన పంట పొలాలు చేజారిపోయాయి. కోతకు వచ్చే సమయంలో వందల ఎకరాల్లో రాళ్లవాన కురియడం ప్రాంత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దాదాపు వంద ఎకరాల పంట పొలాలు రాళ్లవానకు వరిధాన్యం కొట్టుకపోయింది. భారిగా వీచిన ఈదురు గాలులకు నర్మాల, ముచ్చర్ల ప్రధాన రహదారిలో చెట్లు నేలకొరిగాయి.



16లో..

# చేతికచ్చిన పంటలు ఎండిపోతున్నాయి.. కాపాడండి మహాప్రభో..

మొదటి పేజి తరువాయి..

నేనా.. అనే విధంగా పోటీ పడుతున్నారు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతన్నల బాధలను నాయకులు పట్టించుకోకపోవడంపై హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ కెనాల్ దిగువన ఉన్న హుజురాబాద్ నియోజకవర్గంలోని డిబిఎం -15, 16, 17, 18 కాలువల కింద కెనాల్ సాగునీరును నమ్ముకుని పంటలు వేసుకున్న రైతులు పెట్టిన పెట్టుబడులు ఆవిరిపోతూ, కళ్లముందు బీళ్లుగా మారడంతో రైతులు కంటతడి పెడుతుంటే నాయకులు, అధికారులు పంటలపై సమాలోచనలు చేయడంలేదని, సుమారు 400 ఎకరాలలో మొక్కజొన్న పంట, 600ఎకరాలలో వరి పంట చేతికి వచ్చి పాలు తాగుతూ గొలుసు వంచుతున్న ఈ తరుణంలో రెండు తడులు పంటలకు అందుతే.. వందలాది కోట్ల రూపాయల పంటలు చేతికచ్చే అవకాశం ఉండే. కాకతీయ కెనాల్ బంద్ చేసే ముందు అదనంగా మరో మూడు రోజులు ఈ జిల్లా మంత్రులు గానీ, నియోజకవర్గ నేతలు గానీ, ఇరిగేషన్ శాఖ అధికారులు ఎందుకు మూడు రోజులు నీళ్ల ఇవ్వలేకపోయారో.. ? ఆనాడు ఎన్నికలకు ముందు డ్యాంలలో నీరు ఇప్పుడు ఉన్న స్థాయి కంటే ఇంక కింది స్థాయికి పోయిన అనాడు అడగకముందే అన్నం పెట్టిన నాయకులు. ఈరోజు కళ్లముందే చేతికొచ్చిన పంటలు మాడి మసవుతుంటే.. పట్టించుకోవడం లేదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ కెనాల్ తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, హుజురాబాద్, సైదాపూర్, కమలాపూర్ మీదుగా ఆయకట్టు చివరికి సాగునీటి కోసం, తాగునీటి కోసం ఉరకలు వేసింది. ఖమ్మం జిల్లాకు చెందిన నేతలు వారి అవసరాలకు మించి, ఇబ్బడి ముబ్బడిగా కెనాల్ ద్వారా నీరు తీసుకెళ్లారు. ఇద్దరు జిల్లా మంత్రులు, ఒక ఇంచార్జి మంత్రి, పార్లమెంట్ సభ్యులు, నియోజకవర్గం శాసనసభ్యుడు, నియోజకవర్గ అధికార పార్టీ ఇంచార్జి, అధికార యంత్రాంగం అందరు ఉన్న నోటికి వచ్చిన పంటలు నేలపాలు కావడంపై రైతులు బోరున విలపిస్తున్నారు. మూడు రోజులు కెనాల్ కాలువ వదిలితే రైతులు మూడు జన్మలు మీకు ఋణపడి ఉంటామని చేతులెత్తి వేడుకుంటున్నారు. రేపు రానున్న స్థానిక ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులు గ్రామాలకు వెళితే రైతులు నేతల ముందు వారి ఆగ్రహం ఎలా ఉంటుందో..? నేతలు అంచనాలు వేయలేకపోతారు. ఇప్పటికైన ఎండిపోతున్న పంటలకు.. చనిపోయిన వ్యక్తిని దహన సంస్కారాలకు తీసుకెళ్లే మార్గంలో దింపుడు కళ్లంకాడ.. ఇంకేమైన కొన ఊపిరి ఉందో.. బతికివస్తాడోనన్న ఆశతో పిలుపులు పిలిచినట్లు నియోజకవర్గంలోని నేతలు పైస్థాయిలో పైరవీలు చేసి, రెండు, మూడు రోజుల పాటు నీరు తెస్తారని హుజురాబాద్ నియోజకవర్గ రైతులు పంటలను కాపాడండి మహాప్రభో అంటూ చేతులెత్తి వేడుకుంటున్నారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



రబి సీజన్‌లో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తు రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్నా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికంగా అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన సరుకుకు మద్దతు ధర ఉంటుందన్నారు. విక్రయ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. సరుకులు విక్రయించిన వెంటనే అకౌంట్‌లో డబ్బులు పడేవిధంగా చేయాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2320, బిగ్రేడింగ్‌కు 2300 మద్దతు ధర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సొసైటి చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా సహాయ సహకార అధికారి నీరజ, నోడల్ అధికారి విజయభాస్కర్, ఈసీవో కిష్టయ్య, సివిల్‌సప్లై డీఎం సంధ్యారాణి, ఏడిఏ దామోదర్‌రెడ్డి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఏవో మాధవి, ఏఈవో వైజయంతి, వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, డైరెక్టర్ బోనగిని రాణిగణేష్, సీఈవో బిక్షపతి, సిబ్బంది వెంకటేశ్వర్లు, రాజు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, డైరెక్టర్లు దంజ్యానాయక్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతీ మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.2లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ.5లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం 716మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఇందులో 354మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా 97మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడతగా బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జనగామ జిల్లాకి సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటివరకు మొత్తం 43 మంది లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున గురువారం వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా రేపటి లోగా జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండలస్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే2వ తేదీన గ్రామ పంచాయతీ/ వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

# రై రై మంటున్న నీటి అంబులెన్సులు ..

*ప్రభాత వార్తా సుబేదారి:*

హనుమకొండ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల భూగర్భ జలాలు అడుగంటుక పోవడం వల్ల నగరం లోని బస్తీలు కాలనీలో అపార్ట్మెంట్ల లోని బోర్లు పనిచేయడం లేదు దీనివల్ల వాటర్ ట్యాంకర్లని ఆశ్రయిస్తున్నారు దీనికి తోడు పెళ్లిళ్ల గృహప్రవేశాలు ఇతరత్రా ఫంక్షన్ల వల్ల ఈ నీటి ట్యాంకర్ల వినియోగం ఇప్పుడు విపరీతంగా పెరిగిపోతుంది నీటి టాంకర్లపై ఆధారపడి చాలా కాలనీలు అపార్ట్మెంట్లు బస్తీలు వారి యొక్క అవసరాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న నెలలో ఏ విధమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని నగరవాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు ఇదే ఆదునుగా వాటర్ ట్యాంకర్లు యజమానులు విపరీతమైన రేట్లు పెంచుతూ 20 లీటర్ల ట్యాంకర్ కి 800 రూపాయలుగా ఛార్జ్ చేస్తున్నట్లు మీకు టాంకర్ లో తీసుకువచ్చే మీరు అపరిశుభ్రంగా ఉండటం వల్ల పిల్లలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నగర వాసులు తెలియజేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి సారించి నీటి వినియోగానికి సరిపడే కార్యక్రమాలను రూపొందించాలని నగరవాసులు నేటి సరఫరాను అందించవలసిందిగా అధికారులను ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తున్నారు

# మళ్లీ మొదటికొచ్చిన పాతముగ్ధుంపురం విలీనం కథ

*చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

ఎంకి చావు సుబ్బికి వచ్చిన చందంలాగా నాడు హడావుడిగా చేసిన తీర్మాణంలో రెవిన్యూ గ్రామంలో ఉన్న పుణ్యాన మండలంలో ఉండి చెన్నారావుపేటను ఆనుకొని ఉన్న పాతముగ్ధుంపురం రెంటికి చెడ్డ రేవడి లాగా అటు నర్సంపేట ఇటు చెన్నారావుపేట మండలాల్లో కొనసాగుతుండగా ఆ గ్రామాల ప్రజానీకం పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. రాజకీయ నేతల స్వార్థానికి తోడు గ్రామ నాయకుల్లో లోపించిన సమన్వయం మూలంగా పాతముగ్ధుంపురం విలీనం కథ మళ్లి మొదటికి వచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. 1750 జనాభ, 1100 ఓటర్లు, 8 వార్డులతో ఏర్పడిన పాతముగ్ధుంపురం చెన్నారావుపేట గ్రామాన్నే ఆనుకొని ఉంటుంది. నాడు నాయకుల స్వార్థం మూలంగా 2016లో హడావుడి తీర్మాణాలతో ముగ్ధుంపురం రెవిన్యూ గ్రామంలో ఉన్న పాతముగ్ధుంపురం నర్సంపేట గ్రామంలో కలిసిపోయింది.

**-కొన్నిశాఖలు చెన్నారావుపేటలో మరికొన్ని నర్సంపేటలో....**

కాగా పాతముగ్ధుంపురం గ్రామానికి సంబంధించి పాలన పరంగా కొన్ని శాఖలు చెన్నారావుపేటలో మరికొన్ని నర్సంపేట మండలంలో కొనసాగుతున్నాయి. శాంతిభద్రతలు పోలీసు నిత్యవసర సరుకులు, వైద్యారోగ్యం, అంగన్వాడీ వంటివి చెన్నారావుపేటలో కొనసాగుతున్నాయి. అలాగే పాలనలో కీలకమైనటువంటి రెవిన్యూ, పంచాయతీరాజ్, జాతియ ఉపాధిహామి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మరికొన్ని నర్సంపేటలో కొనసాగుతున్నాయి.

**-అలావచ్చి ఇలా వెళ్లిన రెవిన్యూశాఖ.....**

కాగా గ్రామ విలీనంపై స్థానిక నాయకుల ప్రయత్నాలు నేతల సహకారంతో ప్రధానమైనటువంటి రెవిన్యూ కార్యక్రమాలు చెన్నారావుపేట మండలంలో కలిశాయంటూ గత పది నెలల క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో స్థానిక నాయకులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంతోషం ముచ్చటగా మూడు నెలలు కూడా ఉండకుండా పోయింది. ప్రస్తుతం రెవిన్యూ శాఖ పూర్తిగా నర్సంపేట మండలానికి వెళ్లిందని గ్రామపంచాయతీ అధికారులు పేర్కొన్నారు.

**-ముగ్ధుంపురం నుండి గురిజాలకు ఎంపిటిసి స్థానం....**

గతంలో పాతముగ్ధుంపురం ఎంపిటిసి స్థానం ముగ్ధుంపురం పరిధిలో ఉండేదన్నారు. ఇటీవలే ముగ్ధుంపురం గ్రామం నర్సంపేట మున్సిపాలిటిలో విలీనం అయింది. దీంతో ఇక్కడి ఎంపిటిసి పరిధిని 8 కిలో మీటర్ల పరిధిలో ఉన్న గురిజాల గ్రామానికి మారుస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో గ్రామస్తుల నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్లయింది. చెన్నారావుపేటలో కలుస్తదని కళలు కన్న వారికి గురిజాల ఎంపిటిసి స్థానం తెరపైకి రావడంతో మళ్లగుల్లాలు పడుతున్నారు.

**-ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు....**

కాగా చిన్న గ్రామం రెండు మండలాల్లో కార్యక్రమాలు కొనసాగడం ఇంకా ఎన్ని రోజులో అని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటు అటు వెళ్లాంటే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చెంతనే ఉన్న చెన్నారావుపేటను వెళ్లి నర్సంపేటను వెళ్లడం సరికాదంటున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు నేతలు సైతం స్పష్టమైన హామీలు ఇవ్వడం లేదంటున్నారు. గ్రామం విడిపోయిన సుమారు 9ఏండ్ల నుండి తమకు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు.

**-కొరవడిన సమన్వయం....**

కాగా గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు, వివిధ పార్టీల నాయకుల మధ్య సమన్వయం లేకపోవడతోనే సమస్య ఇలానే కొనసాగుతుందని పలువురు పేర్కొంటున్నారు. పలు చోట్ల నూతన మండలాల కోసం ఏకంగా నెలలు, సంవత్సరాల కొద్ది దీక్షలు చేసి సాధించుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. అలాంటిది. విలీన సమస్య పరిష్కారంపై సరిగ్గా దుష్టిపెట్టడం లేదంటున్నారు. ఏదేమైన భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా గ్రామస్తులంతా ఏకమై సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాత వార్త:



ఉపాధి హామీ కూలీల సమస్యల పై జిల్లా కలెక్టర్ , కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తాను,అని ఉపాధి హామీ కూలీల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం. బీర్పూర్ మండల పర్యటనలో భాగంగా సారంగపూర్ వెళ్తుండగా మార్గ మధ్యలో లక్ష్మీ ్రదేవి పల్లె గ్రామ శివారులో ఉపాధి హామీ కూలీలను గమనించిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి ఉపాధి హామీ కూలీల తో మాట్లాడారు కూలీలు వారికి రోజు పని కనిపించేలా చూసి బస్ ఆగేలా సౌకర్యం కల్పించాలనిమాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి కోరారువిషయం తెలుసుకున్న ఆయన అధికారులతో మాట్లాడారు రోజు పని ఎందుకు కల్పించలేక పోతున్నారో తెలుసుకున్నారు సమస్యల నెపంతో కూలీలకు పని కల్పించక పోవడం ఏంటి అని అడిగారుఉన్నత అధికారులతో మాట్లాడి పరిస్థితి వివరించారు ఉపాధి కూలీలకు ప్రతి రోజు పని కల్పించాలని అధికారులకు సూచించారు.అలాగే కూలీలకు బస్ సౌకర్యం కోసం రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేసి వారికి బస్ సౌకర్యం కల్పించేల చూడాలని అన్నారుఅలాగే వారికి సమ్మర్ అలియన్స్ 30 కల్పించాలని కోరారు ఈ సమస్యల పై జిల్లా కలెక్టర్ కు లేఖ రాస్తానని తెలిపారు అనంతరం సారంగపూర్ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో మాజీమంత్రి వర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ...ఉపాధి హామీ కూలీలకు 100 రోజులు పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు100 రోజుల ఉపాధి హామీ పని కూలీల హక్కు అని అన్నారుఈ పథకాన్ని నిరుపేదలను కూలీలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ యుపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ప్రవేశ పెట్టారు అని అన్నారు ఉపాధి హామీ కూలీల సమస్యల పైన కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటు స్వయంగా వెళ్లి వారి సమస్యలను వివరిస్తానని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని ప్రోత్సహించడానికి రుణమాఫీ ఇవాల్టి పరిస్థితిలో దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ చేయడం లేదు బీజేపీ పాలిత రాష్ట్రాలలో రుణమాఫీ ప్రస్తావననే లేదన్నారు. బిఆరెస్ పార్టీ గతంలో 1 లక్ష రూపాయలు చేయాలనీ తలంచి నప్పటికి అది రుణమాఫీ కాకుండా వడ్డీ మాఫీకి సరిపోయిందన్నారు. 2023 ఎన్నికల లో బిఆరెస్ పార్టీ అసలు రుణమాఫీ ప్రస్తావననే లేదన్నారు ఇంతా క్లిష్టమైన పరిస్తితి లో కూడా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు .రైతు భరోసా సంబంధించి కూడా 4 ఎకరాల వరకు ఇవ్వడం జరిగిందన్నారు ప్రభుత్వం ఏ విధమైన నిబంధనలు లేకుండా రైతు భరోసా కల్పిస్తాం అని పేర్కొంది రైతు భరోసా ఏ మేరకు కల్పించగలుగతమో వెంటనే అమలు చేయాలి అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతులతో పాటు కొంత ఆర్థికంగా ప్రోత్సాహం కల్పించాలి అని బావనతోని భూమి లేని నిరుపేద వర్గాలు ఎవరు ఉన్న కానీ సంవత్సరానికి 12,000 ఇచ్చే విదంగా కార్యక్రమాన్ని అమలు చేసే విదంగా ఉగాది నుండి ప్రారంభం చేశారు అని అన్నారు అది కూడా పూర్తిచేయాల్సి ఉంది రైతు భరోసా కానీ ఆత్మీయ భరోసా కానీ ప్రక్రియ ఆరంభించారు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేక పోవడం తోని కొంత సమస్య ఉత్పన్నం అవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆర్థిక సమస్యలు కావచ్చు కారణం ఏది ఉన్న ఈ రెండింటి పై ద్రుష్టి కేంద్రీకరించాలన్నారుత్వరలోనే ప్రభుత్వం ఆత్మీయ భరోసా రైతు భరోసా అమలు చేస్తోందన్నారుఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి , కొక్కు గంగారాం , ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు...

---

# అంతర్ జిల్లా దొంగ అల్లెపు కృష్ణ అరెస్టు

**- 3.5 తులాల బంగారం స్వాధీనం**

**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



అంతరాష్ట్ర దొంగ అల్లపు కృష్ణను ఆరెస్ట్ చేసినట్లు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ... ఈనెల 15న ఉదయం సుమారుగా 9 గంటలకు అల్లెపు రెడ్డి కమలమ్మ భర్త కొమురెడ్డి కలిసి తనకు ఆరోగ్యం బాగోలేనందున జమ్మికుంటలోని వరుణ్ సాయి ఆసుపత్రికి వెళ్ళిగా ఆసుపత్రిలో డాక్టర్ లేనందున తను, తన భర్త ఇద్దరు కలిసి ఇంట్లో సామాన్లు తీసుకుందామని కొండూరి కాంప్లెక్స్ దగ్గరికి వెళ్ళి అక్కడ మెట్ల మీద కూర్చోగా, వీరు కూర్చున్న వద్దకు అల్లెపు కృష్ణ సిద్దిపేట జిల్లా వడ్డెర కాలనీ అను అతను అమ్మ నేను కనపర్తి కార్యదర్శిని, మీ ఇద్దరికి రూ. 4000 పెన్షన్ పెట్టిస్తా, మీ ఇద్దరివి ఆధార్ కార్డ్స్ జిరాక్స్‌లు కావాలని అన్నాడు. ఉదయం పూట మీ ఇంటకి వెళ్తే మీరు ఎవరు లేరని మళ్ళీ ఇప్పుడు ఇక్కడ కనబడ్డారని అన్నాడని తెలిపారు. అతని మాటలు నమ్మి అతని భార్యని అక్కడ కూర్చోపెట్టి ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకురావడానికి తన భర్త వెళ్ళాక అల్లెపు కృష్ణ ఐసిఐసిఐ బ్యాంకు ముందు తీసుకుని వెళ్ళి అక్కడ కూర్చొబెట్టి అమ్మ నీ ఫోటో తీయాలని ఒంటి మీద బంగారం ఉండకూడదని మాయమాటలు చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడు, గొలుసు తీసుకుని, రేషన్ కార్డు పత్రాల కోసం 40 రూపాయలు ఇచ్చి మళ్ళీ వస్తా అని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడని తెలిపారు. బంగారం విలువ సుమారుగా రూ. 80,000 ఉంటుందని పేర్కొన్నారు. బయటికి వెళ్ళేటప్పుడు ఒంటరి మహిళలు, వృద్ధులు ఇలా పెన్షన్ ఇస్తా అంటే నమ్మకూడదని, అలాగే తెలియని వారితో తమ వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని, అనుమానితుల పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వృద్ధాప్య తల్లిదండ్రుల పిల్లలు తల్లిదండ్రుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నిందితుడైన అల్లెపు కృష్ణ అను అతనిని జమ్మికుంట సిఐ వరగంటి రవి, హెడ్ కానిస్టేబుళ్ళు వి. మోహన్, బి. సదయ్య, పిసిలు అబ్దుల్ ఖదీర్, శ్రీకాంత్ 36 గంటలలో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇతనిపై జమ్మికుంటలో 3 కేసులు, హుజురాబాద్ లో 3 కేసులు, కరీంనగర్ లో 10 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు ఉన్నాయని, ఇతను గతంలో రెండుసార్లు పిడి యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడని ఏసిపి శ్రీనివాస్ జీ తెలియజేశారు. అల్లెపు కృష్ణ ఏ గ్రామానికి వెళ్ళినా ఆ గ్రామం యొక్క మహిళలతో ఆ గ్రామం యొక్క పంచాయతీ కార్యదర్శి అని చెప్పి వారికి పెన్షన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వారి దగ్గర నుండి మంగళసూత్రం, నల్లపూసలు లాంటి బంగారు వస్తువులు ఫోటో కి అడ్డు వస్తాయని చెప్పి మళ్లీ ఇస్తానని తన దగ్గర ఉంచుకొని, అక్కడ నుండి వెళ్లిపోతాడనీ, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ వద్దకు వచ్చి మీకు పింఛన్ ఇప్పిస్తాను లేదంటే గవర్నమెంట్ సంక్షేమ పథకాలు ఇస్తాను అంటే నమ్మి మీ దగ్గర వస్తువులు ఎవరికి ఇవ్వకూడదని తెలిపారు.

---

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావు పేట మండల కేంద్రంలో పేకాట స్థావరం పై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. గ్రామానికి చెందిన లింగారెడ్డిగారి సంతోష్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్సై ప్రేమానందం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లారు. పేకాట ఆడుతున్న లింగారెడ్డి సంతోష్, గుడ్ల స్వామి, బోడన్నగారి సురేష్ అను ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 2700 నగదు, రెండు ఫోన్లు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. పేకాట ఆడితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## యువకుడు గల్లంతు...!

**-పోలీసుల గాలింపు**

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో యువకుడు గల్లంతైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పుట్టపోశెట్టి కవిత దంపతుల కుమారుడు పుట్ట రాజేష్ (13) గుండం పెల్లి రోడ్డు లో ఉన్న లింగన్న చెరువులో గల్లంతయినట్టు తెలియ వస్తుంది. రాజేష్ గొర్రెల కాపరి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రోజున రాజేష్ వి చెరువు ఒడ్డున బట్టలు చెప్పులు ఉన్నాయని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

---




## మిస్సింగ్ కేసు నమోదు

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన చిట్యాల గణేష్ (19) గురువారం నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.

## దొంగతనం ఘటనపై సీసీ కెమెరా ద్వారా ఆరా

చందుర్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించి మూడిళ్లలో చోరీకి పాల్పడగా ఈ సంఘటనపై సీసీ కెమెరాల ద్వారా దొంగలను పట్టుకునేందుకు పోలీసులు ముందుకు సాగుతున్నారు, స్మండల కేంద్రానికి చెందిన సిర్రం రాజవ్వ, వెంగల వినోద,ప్రశాంత్ ఇండ్లలో బుధవారం చోరీ జరిగింది. రాజవ్వ రోజువారీగా కోడలు ఇంట్లో పడుకోవడానికి వెళ్లగా, వినోద ఉగాది పండగకు కరీంనగర్ లోని కొడుకు వద్దకు వెళ్లగా తాళం వేసి ఉండడంతో తలుపులు బద్దలు కొట్టి దొంగతనానికి ఒడిగట్టారు, అలాగే చర్చి పాస్టర్ ద్విచక్ర వాహనాన్ని కూడా అపహరించారు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య లు ఘటనా స్థలికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించారు.క్లూస్ టీం అనుమానిత ప్రాంతాలల్లో ఆధారాలను సేకరించగా మరింత సమాచారం కోసం పోలీసులు సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట సిఐ వరంగంటి రవి తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుండారపు కుమార్(46), వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సమ్మయ్య(55) అనువారు రెండు ట్రాక్టర్లు అయిన నెంబర్ టిఎస్ 02 ఎఫ్ఎఫ్ 3798, టిఎస్ 03 ఈక్యూ 9373 ట్రాక్టర్లలో అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా జమ్మికుంట పట్టణంలోని ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద పట్టుకొని అదుపులోకి తీసుకొని గుండారపు కుమార స్వామి, తాళ్లపల్లి సమ్మయ్య లపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు.

## ఆత్మహత్యాయత్నానికి యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన మడికొండ శ్రీనివాస్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య మడికొండ లత పిఎస్ కి వచ్చి తన భర్త మడికొండ శ్రీనివాస్ (49) 8 సంవత్సరముల క్రితం తన సొంత ట్రాక్టర్ నడుపుతూ ఉండగా యాక్సిడెంట్ అయ్యి ఎదుటి వ్యక్తి చనిపోయాడని, దానికి ఖర్చులకి తన భర్త ట్రాక్టర్, భూమి అమ్మాడని, ఇదే విషయం మనసులో పెట్టుకొని అప్పటి నుండి మానసికంగా కృంగిపోయి మద్యానికి బానిసై ఇలా రోజు మద్యం తాగడం వల్ల తన శరీరంలోని అవయవాలు క్షీణించాయని డాక్టర్ చెప్పగా ఆ విషయం మనసులో పెట్టుకొని ఈనెల 15న మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఫిర్యాది పనికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో గడ్డి మందు తాగి కనిపించగా వెంటనే జమ్మికుంట లోని విజయసాయి హాస్పిటల్ కు చికిత్స అందించామని తెలిపింది. అక్కడ రెండు రోజులు చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం 17వ తేదీన ఎంజీఎం కు తీసుకెళ్లగా అదే రోజు రాత్రి చనిపోయాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు.

## పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన అరెల్లి అజయ్ (24) తన తల్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, దీంతో మనస్థాపానికి గురైన యువకుడు గురువారం మధాహ్నం ఫోన్లో వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్యానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించగా బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేర కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియతంగా నిరసన

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>

కోరుట్ల లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శుక్రవారం జుమా ప్రత్యేక నమాజు ఆనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం అన్ని ప్రార్థన మందిరల వద్ద నల్ల రిబ్బన్‌లు ధరించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియతంగా నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లులు ఉపసంహ రించకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మత పెద్దలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదం తెలుపడం దుర్మార్గమని విమర్శించారు. వక్ఫ్ కు ఇచ్చిన భూములు మసీదులకు,దర్గాలకు,అఫుర్ ఖానాలకూ, స్మశానాల నిర్మాణ కోసం, మతపరమైన, ధర్మిక కార్యక్రమాల కోసం తమ పూర్వికులు భూము



లను దానం చేశారన్నారు. తమ పూర్వికులు దానం చేసిన భూములపై ఎవరికి హక్కు ఉండదని అది దేవుని పేరుతో ఉన్న ఆస్తి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల కమిటీ సభ్యులు,మోలానాలు, మోజన్లు, ఇమామ్లు,మత గురువులు,మత పెద్దలు, ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

<u>కోరుట్ల రూరల్, ప్రభాతవార్త</u>



కోరుట్ల మండలం సంగెం, నాగులపేట గ్రామాల్లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, అసెంబ్లీ ఈ ప్రోగ్రాము కోర్డినేటర్ కత్తి వెంకట స్వామి పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, అహింస మార్గాన్ని గ్రామ గ్రామ న ప్రతి ఒకరు ఆచరించాల్సిన అవసరం వున్నదని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ని మంత్రి వర్గం నుండి తొలగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగని మార్చివేయాలని చూస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షులు నాయిని సురేష్, సేవదల్ రాష్ట్ర కోశాధికారి శ్రీగద్దె నరహరి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మంతెన నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొల్లి నరసయ్య, పోతుగంటి వెంకగౌడ్, పరుస తుకారాం,సింగిరెడ్డి నవీన్ రెడ్డి ముంజ రాజా గౌడ్, జక్కుల రాజం, రామచంద్ర రావు, జనీల్, సింగిరెడ్డి శేఖర్ రెడ్డి, తీగల మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>

కోరుట్ల పట్టణ 7,8,9,వ వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జ్ ల ఆధ్వర్యం లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు కార్యకర్తలతో గంగాధర్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై అవగాహనా కల్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జిలు ముత్యాల గంగాధర్, అయిండ్ల గణేష్, ఎడ్లరమేష్, ఈర బత్తిని దశరథం, అన్నం అనిల్, ఎంబేరి



నాగభూషణం, ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్, జిందమ్ లక్ష్మీ ్మనారాయణ, బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూంరెడ్డి, రాజోజి భూమయ్య, మ్యాకల నర్సయ్య, సోగ్రాభి, నాజుముద్దీన్, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, శ్రీరాముల అమర్, ఏ ఆర్ అక్బర్, మచ్చ కవిత, చిట్యాల లక్ష్మీనారాయణ, ఎతిరాజం నర్సయ్య, కట్కమ్ దివాకర్,వాసం అజయ్, యటం అరుణ్, చిలువేరి విజయ్, తెడ్డు విజయ్, తునికి సాయి, రాచకొండ నవీన్, గోపి, జీకురి కిషోర్ , కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, వార్డుల మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నేత సామల్లమల్లేశం కు ఘన నివాళులు

<u>కోరుట్ల టౌన్, ప్రభాతవార్త</u>

ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, స్వర్గీయ సామల్ల మల్లేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి ప్రభాకర్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్మిక వర్గానికి వారి హక్కుల కోసం సమస్యల సాధన కోసం తన జీవితాంత కాలం ఉద్యమించాడని ఆయన లేని లోటు బీడీ కార్మిక సంఘానికి కార్మిక వర్గానికి ఉమ్మడి జిల్లా కరీంనగర్, ఏఐటీయూసీ రాష్ట్ర లోనే నేతను కోల్పోయి వారు లేని లోటు ఇంకా కొట్టొచ్చినట్టు కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యుడు చెన్న విశ్వనాథం, తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు ఎండి మోలానా, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ రాధ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి సమీర్, పట్టణ నేతలు వేముల రమేష్, గుండేటి పోశెట్టి, కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల వార్త

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర

<u>కోరుట్ల రూరల్, ప్రభాతవార్త</u>



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ ల పిలుపుమేరకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణా రావుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యం లో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి శ్రీ గద్దె నరహరి ఆధ్వర్యంలో గురువారం దళితవాడలో భోజనం చేసి, గ్రామంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా అధ్యక్షులు నాయిని సురేష్ తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష లు కొంతం రాజం, కోరుట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పటేల్, సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తుకారం, గ్రామ శాఖ సేవ దళ్ అధ్యక్షులు అఖిల్, సీనియర్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ ఏర్పాటు

<u>కోరుట్ల టౌన్, ప్రభాతవార్త</u>

పట్టణంలోని అతి పురా తనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయ నూతన కార్యవర్గాన్ని దేవాదాయ శాఖ శుక్రవారం ప్రకటించారు. వీరిలో ఆలయ చైర్మన్గా ఎతి రాజం నరసయ్య, ఆలయ ధర్మకర్తలుగా నీతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ కుమార్, చిట్యాల పద్మలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా నియామకమైన కార్యవర్గం శనివారం ఆలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే సంజయ్.

**మల్లాపూర్, ప్రభాతవార్త:** వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్, రత్నపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల నియోజక వర్గ శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతుధర అందెవిధంగా చూడాలని నిర్వాహ కులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యం. దేవరాజ్, సి.సి. లక్ష్మీరాజం, వి.ఓ.ఏ. లు స్వప్న, శివకుమార్, కొనుగోలు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# జగిత్యాల పట్టణంలో అర్ధరాత్రి పోలీసుల ప్రత్యేక తనిఖీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాలమేరకు జగిత్యాల పట్టణం లోగురువారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అని జిల్లా ఎస్పి ఆలోచన మేరకు జగిత్యాల పట్టణం లోని ప్రధాన కూడలు,బస్ స్టాండ్,చౌరస్తాల్లో, రహదారి పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిషేధిత మత్తుపదార్థాలు, ఇతర చట్టవిరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో , బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం:నేరాలు నివారించడం,నిషేధిత మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిరోధించడం,చట్టవిరుద్ధ చర్యలపై పటిష్ట నిఘా పెట్టడం మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి వారి వివరాలను అడగడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అదికారులు కోరారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం**

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రేకులపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా రేకులపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ప్రతిష్టాపన పూజలలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం కులస్తులు ఆధ్వర్యంలో జీవన్ రెడ్డిని సన్మానించి ఆలయ అర్చకులు రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు ఎల్లప్పుడు తోడుగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఏ.ఎం.సి డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె శ్రీమతి జితేందర్ యాదవ్, మసర్తి రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్ యాదవ్, సారంగపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్లు భూమారావు మోహన్ రావు ,మొండయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అఖిల్ గౌడ్, అభిలాష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ తిరుపతి



మల్లీశ్వరి, చిట్ల శేఖర్, లక్ష్మణ్ ,శ్రీను , నవీన్ రావ్ మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో అర్హులైన వారికే లేబర్ కార్డులు ఇవ్వాలి

**ఇతర రాష్ట్రాల లేబర్లతో దెబ్బతిన్న ఉపాధి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాలలో గృహ నిర్మాణ వ్యవస్థ దెబ్బతిన్నదని వీటిపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నారని తెలంగాణ బిల్డింగ్, కన్సల్టింగు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. కిరణ్, గౌరవ అధ్యక్షులు వెన్న మహేష్ లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 21,22 రెండు



రోజుల పాటు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే 4 వ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను శుక్రవారం జగిత్యాల లో ఏఐటీయూసి పిలుపు మేరకు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్, మహేష్ లు మాట్లాడుతూ బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వల్ల స్థానిక లేబర్లకు ఉపాధి దెబ్బతిన్నదని పేర్కొన్నారు. స్థానిక కార్మికులకు ప్రభుత్వ నిర్మాణ రంగంలో పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జగిత్యాలలో అర్హులైన కార్మికులకే లేబర్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కిరణ్, మహేష్లు అధికారులను కోరారు. కార్యక్రమం లోజగిత్యాల టౌన్ కార్యదర్శి శివ ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిరామిళ్ళ రాంబాబు, కోశాధికారి, మల్లేశం, రంజిత్, ప్రశాంతు, ప్రతాప్ సింగ్,పీ.నాగరాజు ఉన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి,గొడుగుల పంపిణీ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల వారి వీధులలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఎండ మరియు వర్షం నుండి రక్షణగా ఉపయోగపడేలా పెద్ద మరియు చిన్న గొడుగుల పంపిణీ నిన్న చేయడం జరిగింది. సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో ఇట్టి గొడుగుల పంపిణీ సేవతో పాటు , అలాగే వివిధ దీనజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా2 నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు ఉచితంగా మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని, చెప్పులు , తల టోపీలు , బట్టర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు , ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీ ్మనారాయణ, తాటిపర్తి దశరథ రెడ్డి , గుండ రాజశేఖర్ , పిప్పరి రాజేందర్ , గణపతి



నరేం దర్ రాజు , మహంకాళి మహేష్ మరియు మహిళా సభ్యులు బట్టు శ్రీలత, తాటిపర్తి స్వప్న, గుండ అర్చన, జక్కం సరిత, సామ రజిత, వూటూరి నాగరాణి, బట్టు సాధన , మార విజయలక్ష్మి ్మ, బట్టు దీప, బట్టు ఆనంద వర్ధిని పాల్గొనడం జరిగింది.

# నిరుపేద వెలమ కులస్తులకు ఆర్థిక భరోసా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద పద్మనాయక సభ్యునికి వెలమ కుల సంఘ సభ్యులు ఆర్థిక భరోసాను కల్పించారు. జగిత్యాల పద్మనాయక ఎ సి హాల్ లో ఇటీవల మృతి చెందిన గండ్ర వంశీధర్ రావు పిల్లల సహాయార్థం పద్మనాయక సంఘం ఆధ్వర్యంలో సేకరించిన డబ్బులు 4 లక్షల ఫిక్స్ డ్ బాండ్ రూపంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీటితోపాటు ఎమ్మెల్యే సంజయ్ 25000, డాక్టర్ వేణు బాబు 25000, ఒరుగంటి రమణారావు 10,000, అల్లిపూర్ పద్మనాయక సంఘం నుండి 34,000 నాచుపల్లి పద్మనాయక సంఘం నుండి 31,000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పద్మనాయక సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి అండగా సంఘం ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు సురిగినేని కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మనేని ప్రశాంత రావు, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రావు, అజయ్ రావు,అనిల్ రావు, మెన్నేని సురేందర్ రావు, పునుగోటి సురేందర్ రావు,రాంప్రసాద్, మహిళ కార్యవర్గ సభ్యులు సరళ, హరిప్రియ మరియు సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు, ఒరుగంటి రమణారావు, కొలుగూరి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# యువత సేవాభావం అలవర్చుకోవాలి

**ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు.. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో... జిఎంఆర్ వరలక్ష్మి ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు. శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు. ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, నాయకులు కోల శ్రీనివాస్, డాక్టర్ మహేందర్ బాబు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,వనిత,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ మాదిరిగా భూదార్ ప్రయోజనాలు ఇలా..

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఆధార్ కార్డుతో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే రైతులకు సంబంధించిన భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య కేటాయించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే కేంద్రప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టనుంది. భూదార్ తో కలిగే ప్రయోజనాలను ప్రజల సమాచారం కోసం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. భూ కమతాలకు విశిష్ట సంఖ్య కేటాయించడం అంటే భూమికి ప్రత్యేక గుర్తింపు నివ్వడం .ఇది భూ యజమాని స్థానం, విస్తీర్ణం, మొదలైన వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడుతుంది. భూమి ఉపయోగాన్ని నిర్ధారించవచ్చు. ఆక్రమణలను, అక్రమ కట్టడాలను నివారించడానికి సహాయపడుతుంది. విశిష్ట గుర్తింపు సంఖ్యల వల్ల భూములను బ్యాంకింగ్, భీమా వ్యవస్థలతో అనుసంధానం చేయవచ్చు. భూ యజమాని హక్కులను తేలికగా గుర్తించవచ్చు. దీని వల్ల భూ వివాదాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం వుంటుంది. భూ వివరాలను డిజిటల్ రూపంలో నిల్వ చేయడం సులభతరం అవుతుందని హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో కరాటే బెల్ట్స్, సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల శ్రీ సరస్వతి శిశుమందిర్ ఎస్ ఎస్ ఎస్ ఎం లో కరాటే బెల్ట్స్, సర్టిఫికెట్స్ ప్రతిభ కనబర్చిన 55 మంది విద్యార్థులకు ప్రధానోత్సవ కార్యక్రమం బెల్ట్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేసిన ప్రిన్సిపల్ రాజేందర్ ఇట్టి కార్యక్రమంలో మర్రిపెల్లి లింగయ్య బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్,తిరుమల నరేష్ బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ పంపిణీలో పాల్గొన్నారు.



## అకాల వర్షం..అపార నష్టం..తడిసిన ధాన్యంతో రైతన్న విలవిల

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



చేతికి వచ్చిన పంటను అమ్ముకొని నాలుగు డబ్బులు సంపాదించుకున్నమనే తరుణంలో అకాల వర్షం రైతన్నకు అపార నష్టాన్ని చేకూర్చింది. వరి పొలాలు కొంతమంది కోసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా. మరికొందరు వరి పొలాలను కొయ్యలేక అలాగే ఉంచారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండల పరిధి గ్రామాల్లో వర్షం బీభత్సాన్ని సృష్టించింది ఈదురు గాలులతో రాళ్ల వర్షంతో ఇబ్బందులకు గురిచేసి చేసింది. ఈదురుగాలులతో వర్షంతో మామిడి రైతులు కూడా కుదేలవుతున్నారు. మోతాదులో ఉన్న మామిడికాయ ఈదురు గాలులను తట్టుకోలేక నేలరాలి పోతున్నాయని మామిడి రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ప్రారంభించడంతో వరి ధాన్యాన్ని అమ్మడం కోసం కేంద్రాలకు తీసుకువచ్చిన రైతన్నలకు తాటి పత్రాలుకూడా అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతన్నలు ఆరోపిస్తున్నారు. హడావిడిగా కేంద్రాలను ప్రారంభించారు కానీ ఆ కేంద్రాలలో సౌకర్యాలను ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం. ఏది ఏమైనా అకాల వర్షంతో తడిసిన ధాన్యంతో రైతన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. రాళ్ల వర్షంతో సజ్జ పంట, నువ్వు పంట దెబ్బతినే అవకాశం పుష్కలంగా ఉందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షంతో ఈదురు గాలులతో ఎద్దండి వడ్డెర కాలనీలో ఇల్లు పూర్తిగా కూలిపోయింది. దీంతో ఆ కుటుంబం వీధిపాల య్యింది. డబ్బా నుంచి అమ్మక పేట వెళ్లే దారిలో తాటి చెట్టు రోడ్డుకు అడ్డంగా పడింది. లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు కూడా తెగి రోడ్డుపై పడ్డాయి. రోడ్డుకు చెట్లు నేలకూలడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గోధురు గ్రామంలో చెట్లు విరుగుబడి 11 కెవి స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల జ్ఞాపకార్థం ఈనెల 20, ఆదివారం రోజున మెట్పల్లి పట్టణంలోని స్థానిక సాయి శ్రీనివాస హాస్పిటల్, కాంటినెంటల్ హాస్పిటల్ గచ్చిబౌలి హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సాయి శ్రీనివాస హాస్పిటల్ వ్యవస్థా పకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మెట్పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కొమిరెడ్డి రాములు కుటుంబంతో తమకు వ్యక్తిగతంగా, రాజకీయంగా ఉన్న సుదీర్ఘకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయా లలో తనను నిరంతరం వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ,తమ ఎదుగుదలకు కృషి చేసిన రాజకీయ గురువు కొమిరెడ్డి రాములని, మరోవైపు తనకు వృత్తిపరంగా వ్యక్తిగత తోడ్పాటునందించి తాను జీవితంలో స్థిర పడడానికి తోడ్పడ్డారని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు కోసం తాము నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు గతంలో కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల చేతులమీదుగా ప్రారంభించే వాడినని, ప్రస్తుతం వారు లేకుండా వారి స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించవలసి రావడం తమను బాధకు గురి చేస్తోందంటూ శ్రీనివాస్ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, పట్టణ వార్డ్ కౌన్సిలర్ యామ రాజయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ, చిదుగు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్టాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ

మెట్ పల్లి, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని ఉపసంహరిం చుకోవాలని మెట్ పల్లి పట్టణ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ బిస్మిల్లా మజీద్ లో జుమ్మా నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి,కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈసంద ర్భంగా పలువురు ముస్లిం జేఏసీ ఆర్గనైజేషన్ నాయకులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టి వక్ఫ్ ప్రొటెక్షన్ బిల్ 2025 తీసుకు వచ్చిందని,రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదం తెలుపడం దుర్మార్గమని విమర్శించారు.వక్ఫ్ కు ఇచ్చిన భూములు మతపరమైన,ధార్మిక కార్యక్రమాల కోసం తమ పూర్వీకులు భూములను దానం చేశారన్నారు. తమ పూర్వీకులు దానం చేసిన భూములపై ఎవరికి హక్కు ఉండదని అది దేవుని పేరుతో ఉన్న ఆస్తి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని



పక్షంలో పెద్ద ఎత్తున ముస్లిం జేఏసీ తరఫున శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ ఆర్గనైజేషన్ నాయకులు మహమ్మద్ తమీజ్,మహమ్మద్ నయీమ్,ఆల్ హాజ ఖాజా అజీమ్,మహమ్మద్ రైసొద్దీన్, మహమ్మద్ అఖిల్,మర్కజ్ ఇంత జామి కమిటీ మిల్లతే ఇస్లామియా అధ్యక్షుడు అక్తర్ జానీ , తదితరులు పాల్గొన్నారు.

## వర్షంకొండ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని వర్షకొండ ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలో వార్షికోత్సవ వేడుక లను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వక్తలు తమ విలువైన సందేశాన్ని అందించారు. ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులతో నింపి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. అనంతరం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను కూడా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూప్పిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులు కొనియాడారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను రూపురేఖలు మార్చుతున్నామని ప్రధాన ఉపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్ తెలిపారు. పాఠశాలలో ఏమి చేసినా అది దాతల సహకారంతోనే చేయడం జరుగుతుందని వివరించారు. తల్లిదండ్రులు, దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలను ఇంకా అభివృద్ధి పథంలో నడిపించాలనీ కోరారు. ప్రభుత్వ పాఠశాలకు మైపాల్ అనే దాతను పరిచయం చేసిన నారీ నాగేష్ లింగారెడ్డిని ప్రధానోపా ధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు, మైపాల్ ప్రభుత్వ పాఠశాలకు ఎంతగానో చేయూతను దించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీఎంపిటిసి వెంకట్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, బిజెపి మండల అధ్యక్షుడు బాయిలింగారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం కాళిదాసు, రామేశ్వర్, నారి నగేష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ మీరా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు పోచయ్యకు ఘన నివాళులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు తాళ్లపల్లి పోచయ్య 8వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన అతని కుమారులు తాళ్లపల్లి శంకరయ్య, మల్లయ్య ,లక్ష్మణ్, రమేష్ లు ఈ సందర్భంగా వారి స్థూపానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించినారు

# మెట్‌పల్లి వార్త

## గ్రామాల్లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు గోధూర్, తిమ్మాపూర్ తండా, యమపూర్, వేముల కుర్తి, వర్ష కొండ, డబ్బా గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తూ కీర్తనలు పాడుతూ ప్రభువును స్మరించుకున్నారు. మానవాళి కోసం ఏసుప్రభు సిలువలో బలి అయిన సందర్భాన్ని పాస్టర్లు తెలియపరిచారు. పలికిన ఏడు మాటలు సందర్భాలను వివరించారు. శుక్రవారం చనిపోయి ఆదివారం తిరిగి లేస్తాడు అనే విశ్వాసంతో క్రైస్తవ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బాబురావు, బలిపీఠం, గిద్యోను, జోసెఫ్, డాక్టర్ శ్రీధర్, పురుషోత్తం, కరుణాకర్, సొలోమోన్ రాజ్, సౌభాగ్యమ్మ, దయమని, మేరి, అంకిత్ కుమార్, శశాంక్, అర్పన్ కుమార్, దైవిక్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## రేగుంట వివి రావు పేటలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

మల్లాపూర్-ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం లోని గొర్రెపెల్లి, వెంకటరావు పేట, వేంపల్లి, రేగుంట గ్రామం లో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం లు నిర్వహించడం. బాపు ఆశయం లను మరియు భీమ్ ఆలోచన లను మనము కాపాడుకోవాలి లేకపోతే మన మనుగడకు ప్రమాదం వాటిల్లు తుంది. కావున మనము అందరం మన రాజ్యాంగం ను రక్షి ంచుకోవాలి మన కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఇంటి ఇంటి కి వెళ్లి వీటిపై అవగాహనా కల్పించాలిఅని ఈకార్యక్రమ ఇంచార్జ్ సత్యం గౌడ్ మరియు జువ్వాడి కృష్ణరావు మరియు ఎలాల జలపతి రెడ్డి గార్లు మాట్లాడం జరిగింది. ఈకార్యక్రమంలో పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజన్న, ఏ ము సి చైర్మన్ పుష్పలతకంచు రాజు నాగరాజు గౌడ్, జోగులా రాజేష్, కృష్ణ రెడ్డి, మండ్ల రాజారెడ్డి తిరుపతి, మిట్టపల్లి జలపతి రెడ్డి, ననం రాకేష్, పోతు శేఖర్, జలందర్, శ్రీనివాస్ రెడ్డి,కోటగిరి ఆనంద్ గౌడ్, సిరిపురం రవీందర్, పెరుమళ్ళ రాజేందర్, కొట్టి పడతా రమేష్, మరి పెల్లి మల్లయ్య, బండారి రమేష్, నల్ల బాపు రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలుగోన్నారు.

## కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని మెట్లచిట్టాపూర్,విట్టంపేట,గ్రామాలలో జై బాపు ,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి,రాజ్యాంగం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుంకెట ఆనంద్,గూడూరి తిరుపతి, సింగిరెడ్డి మహేష్ ,మాజీ సర్పంచ్ రాజాగౌడ్ ,చిరంజీవి,ముత్యాల అనిల్,రమేష్,రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో బొప్పాపూర్ ముస్లింల నిరసన

### వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని డిమాండ్

ఎల్లారెడ్డిపేట.,ఏప్రిల్ 18,ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జామ మసీదులో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్ మరియు గ్రామ అధ్యక్షులు ఇర్ఫాన్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వక్ఫ్ సంబంధించిన భూములు ముస్లిం పెద్దలు కోటీశ్వరులు, దానాలుగా ఇచ్చిన భూములు అని అన్నారు. ఇట్టి భూములు దాన, ధర్మాలుగా వచ్చిన భూములని, ట్రస్టుల ద్వారా, సొంతంగా కొనుగోలు చేసిన భూములని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వక్ఫ్ భూముల కోసం ప్రాణాలు సైతం అర్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ హుస్సేన్, ఖలీద్, వహీద్, వాజిత్, షాకీర్ హుస్సేన్, సల్మాన్, జాకీర్ హుస్సేన్, జహ్వార్, హుజూర్, కరీం, ఖదీర్,సుమారు 300 మంది సభ్యులు పాల్గొన్నారు

## చలో వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కర

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఈ నెల 27 న వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభ "చలో వరంగల్" పోస్టర్ ను నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు.పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన మాజీ వైస్ చైర్మన్ వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా సభకు తరలి రావాలని కోరారు. కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి వెంకట్ నర్సింహా రెడ్డి, అనిల్ కుమార్,రవీందర్ గౌడ్, సాదుల్, రఘు, వెంకన్న, శ్రీనివాస్, పర్శరాములు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని శుక్రవారం ఘనంగా సన్మానించారు.మండలములోని కందికట్కూరులో కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు.మీ నాయకత్వంలో మరిన్ని మంచి పనులు జరగాలని, ఎల్లవేళలా అన్ని కార్యక్రమాలలో మీతోడు మీ వెన్నంటి ఉండి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటామని వారు అధ్యక్షునికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాస తిరుపతి,కంది లక్ష్మణ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బిగుళ్లవిజయ్,దొమ్మాటి సంతోష్,నల్ల వంశీ,ఎగుర్ల మల్లేశం,అనిల్,మహేందర్, లోకేష్,సందీప్ రెడ్డి పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామములో ఇటీవల మృతి చెందిన కీర్తి రాజు కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. గత ఎనిమిది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలవేణి రమేష్ సంఘ నిధి నుండి 5 వేల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ రేగుల బిక్షపతి,మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముల నర్సింగం,ఉపాధ్యక్షులు గరిగె సత్తయ్య,చొప్పరి రాజయ్య దండవేణి రజినీకాంత్, కీర్తి ఎల్లయ్య, కీర్తి సాగర్, కుమ్మరవేణి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సౌకర్యానికి నిధులు విడుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములో ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద నిరంతర విద్యుత్ సౌకర్యానికి నిధులు మంజూరు అయినట్లు సెస్ ఏ ఈ నగేష్ శుక్రవారం తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో 3 లక్షల 80 వేలు మంజూరు చేయగా,విద్యుత్తు పనులు పూర్తిచేసి ఎల్లమ్మ గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఇల్లంతకుంట అర్బన్ ఫీడర్ నుండి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి 24 గంటల విద్యుత్ కోసం గాను 25 కెవి సింగిల్ ఫేస్ డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ అక్కెం ఎల్లయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, కొయ్యడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల పెండింగ్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 4 సంవత్సరాలుగా స్కాలర్ షిప్, ఫీజు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొత్తం బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని, ఇప్పటికీ విడుదల చేయకపోవడం సరికాదన్నారు. విద్యా సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులు ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామంటూ చెపుతున్నారన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టే పరిస్థితి ఉందని, గ్రామీణ ప్రాంత కళాశాలల యాజమాన్యాలు సైతం ఫీజు బకాయిలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని, ఇంటర్ నుండి ఇంజనీరింగ్ వరకు మూడేళ్లుగా రీయింబర్స్మెంట్ కింద చెల్లింపులు చేయకుండా కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని సూచించారు. బకాయిలు విడుదల చేయని పక్షంలో ధర్నాలు చెప్పడతామని పేర్కొన్నారు.

## 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వం ప్రతి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మొత్తం 1023 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని అన్నారు. జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లలో 300 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించు కోవాలని, ప్రభుత్వం నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తుందని, హౌసింగ్ శాఖ అధికారులు నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వేగంగా నిర్మించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్

### ఒక తల్వార్, కత్తి, థార్ వాహనము సీజ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ కు ఆటంకం కలిగించిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.వివరాల ప్రకారంమండలములోని జవారిపేట గ్రామములో ఈ నెల 16 న కుంట శ్రీనివాస్ రాత్రి 11.45 గంటల సమయములో విధులు నిర్వహిస్తున్నాడు. విధులు నిర్వర్తించే సమయం లోపెల్లి ఊరేగింపు జరుగుతుంది. అదే గ్రామానికి చెందిన గొరవేణి శ్రీకాంత్ తన మిత్రుని పెండ్లి కావడముతో చింతకుంట వద్ద థార్ వాహనాన్ని అద్దెకు తీసుకొని గ్రామానికి వచ్చినట్లు సమాచారం. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా తల్వార్ పట్టుకొని పెండ్లి భరత్ లో డ్యాన్స్ చేస్తున్నాడని తెలిపారు. డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ వద్దు వారించిన వినకుండా దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు. కొద్దీ సమయం తర్వాత శ్రీకాంత్ అక్కడి నుండి థార్ వాహనములో పారిపోయినట్లు సమాచారం. జెసిబి ఆపరేటర్ గా పని చేసే నిందితుడు శ్రీకాంత్ వ్యాసనాలకు అలవాటు పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లు తెలిపారు. ఈ మధ్యే నిందితుడు గురుద్వార్ వెళ్లి తల్వార్, కత్తి కొనుగోలు చేసినట్లు సమాచారం.రెండు రోజుల నుండి తప్పించుకు తిరుగుతున్న శ్రీకాంత్ ను సమాచారం మేరకు శుక్రవారం మధ్యాహ్నం తాళ్లపల్లి చౌరస్తా వద్ద థార్ వాహనము తో పాటు నిందితుణ్ణి పట్టుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కుంట శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు వాహనముతో పాటు తల్వార్ మరియు కత్తి ని సీజ్ చేసి నిందితుణ్ణి రిమాండ్ కి తరలించారు.నిందితునిపై ఇప్పటికే ఏడు కేసులు నమోదయ్యాయి. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా మారణాయుదాలను ప్రదర్శించినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## నేడు జరిగే స్వచ్ఛ ఎగ్జిబిషన్ కు ఏర్పాట్లు పూర్తి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో శనివారం హుజురాబాద్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో జరిగే స్వచ్ఛ హుజురాబాద్ ఎగ్జిబిషన్ కు శుక్రవారం ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వచ్ఛ ఎగ్జిబిషన్ లో



పాల్గొనడానికి హుజురాబాద్ పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు సుమారు వంద మందికి పైగా పాల్గొననున్నారు. వారు పర్యావరణం, ప్లాస్టిక్ రహిత వస్తువుల ఉపయోగం పై తయారు చేసిన ఎగ్జిబిట్లను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ రమేష్ బాబు, డిఈఓ జనార్దన్ రావు, సిడిఎంఎ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొననున్నారని మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు అల్పాహారంతో పాటు భోజన వసతి కల్పించినట్లు, తాము తయారు చేసిన ఉత్తమమైన ఎగ్జిబిట్లకు ప్రశంసా పత్రంతో పాటు అవార్డులు కూడా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

**-- పుల్ల వంశస్థుల ఆధ్వర్యంలో కమలాపూర్‌లో సత్కారం**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు విజేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు పుల్ల వంశస్థుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో ఆయన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ పురస్కారాన్ని పురస్కరించుకొని ఈ సత్కారం జరిగింది. కమలాపూర్ కు చేరుకున్న మందకృష్ణ మాదిగకు శ్రేణులు పూలమాలలతో, డోలుచప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ వర్గీకరణ సాధించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.... 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమ విజయానికి ప్రధానమంత్రి మోదీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ కీలకంగా నిలిచిందని, ఈ విజయాన్ని ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కార్యకర్తలకు అంకితమిస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహా జనార్ సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకట స్వామి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సదానందం, కమలాపూర్ పుల్ల వంశస్థులు, తెలంగాణ విఠల్, ఏపూరి సోమన్న, వరంగల్ శ్రీనివాస్, మిట్టపల్లి సురేందర్, పుల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఇద్దరు అంతర్రాష్ట ఎటిఎం దొంగల అరెస్ట్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

ఇద్దరు అంతర్రాష్ట ఎటిఎం దొంగలను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఆరుగురు సభ్యులతో ఒక టీంగా ఏర్పడి రాజస్థాన్ నుండి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో తిరుగుతూ పెర్టో కంపెనీకి చెందిన ఎటిఎంలను గుర్తించి వాటి ద్వారా దొంగతనాలు చేస్తూ, తెలంగాణకి చేరుకొని ఎటిఎంలో దొంగతనం చేసిన రాజస్థాన్‌కి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో రాజస్థాన్‌కు చెందిన సిద్దిక్ ఖాన్, ఆరిఫ్ ఖాన్‌లను ఉన్నారు. ఈ నెల 15న ఉదయం పెద్దపల్లి కునారం క్రాస్ రోడ్డు వద్ద గల ఎస్‌బిఐ బ్రాంచ్ ఎటిఎంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎటిఎం మిషన్‌ను తెరిచారని, ముంబాయిలో గల సెక్యూరిటీ విభాగం వారు సంబంధిత బ్యాంక్‌కు సమాచారం ఇవ్వగా ఎబిఐ ఎటిఎం ఛానెల్ ఎగ్జిక్యూటివ్ నలుమంచు రజనీకాంత్ తోటి సిబ్బంది ఎటిఎం వరకు చేరుకునే సరికి ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండి ఎటిఎం క్యాబిన్ నుంచి బయటకు పారిపోయారని, ఆ తరువాత వారిని సిసి కెమరాల ద్వారా గుర్తించగా, ఇద్దరు వ్యక్తులు ఎటిఎం మిషన్ ఫ్రంట్ డోర్‌ను ఓపెన్ చేసి యథావిధిగా మళ్లీ క్లోజ్ చేశారని, మిషన్‌లో డబ్బులు పోలేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు కేసు నమోదు చేసుకున్నారు. తర్వాత కేసు దర్యాప్తులో భాగంగా ఆ ఎటిఎంలో పెద్దపల్లికి చెందిన పుట్ట శివ కుమార్ అనే వ్యక్తి 500 రూపాయలు విత్ డ్రా చేయగా డబ్బులు రాలేదని, కానీ అతని బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయినట్లు తెలిసిందని, దీంతో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఎటిఎం ఫ్రంట్ డోర్‌ను ఓపెన్ చేసి డబ్బులు బయటకు రాకుండా చేసి డబ్బులను వారు దొంగిలించినట్లు గుర్తించారు. దొంగలిద్దరూ పెద్దపల్లి చుట్టూ పక్కల మరిన్ని పెర్టో ఎటిఎంల కోసం తిరిగి ఏం లాభం లేకపోయే సరికి కాగజ్ నగర్‌కు వెళ్దామని రైల్వే స్టేషన్‌కు వస్తుండగా, సాయంత్రం 4గంటల సమయంలో పోలీసు వారు బ్యాగ్‌లు చెక్ చేస్తుండగా, పోలీసు వారిని చూసి, పారిపోతున్న వారిద్దరిని పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి టి ఆకారపు కీ, ఐదు ప్లాస్టర్లు, నాలుగు చిన్న రేకు ముక్కలు, ఒక కట్టర్, రెండు సెల్‌ఫోన్స్, 500 రూపాయల నోట్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాజస్తాన్‌లో వీరిపై ఐదు కేసులు ఉన్నాయని సమాచారం ఉందని తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు, మల్లేశం, సిబ్బంది ఎస్.రాజు, రఘు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కె.ప్రభాకర్, సతీష్, ఎం.అనిల్ కుమార్‌లను పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ అభినందించారు.

## శ్రీపాద స్మారక బస్ స్టాండుకు భూమి పూజ

**రామగిరి ప్రభాతవార్తా**

మగిరి మండలం బేగంపేటలోని ప్రధాన చౌరస్తాలో మాజీ శాసనసభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు స్మారక బస్సు స్టేషన్ కు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ



మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కట్టడాలను కూల్చివేసి గ్రామ ప్రజలకు నిలువ నీడ లేకుండా చేశారనీ అయితే పడగొడితే నిలబెడతామని, కూల్చేస్తే పునర్నిర్మిస్తామన్నారు.ఇప్పటికే గ్రామంలో వాడవాడలా దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొన్ని రోజుల క్రితం బస్టాండ్ స్థలంలోనే మంత్రి శ్రీధర్ బాబు నూతన బోరు వేయించారని దాసరి శివ గుర్తు చేశారు.కార్యక్రమంలో బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్,బర్ల శ్రీనివాస్, ముస్త్రాల శ్రీనివాస్, కాటం సత్యం, అవినాష్ గౌడ్, అనవేన రాయమల్లు, మాతంగి కుమార్ ,బొంతల రవి, జట్టవేన రంజిత్, శ్రీమంతుల లచ్చులు, దుర్గి కొమురయ్య ,బాణాల వీరాచారి, గోవిందుల రాజీరు, ఎస్ కె కాజా పాషా, గూడెల్లి సురేష్ ,ఏట రమేష్, ఇల్లందుల సంజీవ్ ,ఊదరి రవీందర్, సుద్దాల సంపత్ ,సిరిపురం శ్రీనివాస్, ఊదరి రమేష్ ,బొంతల రమేష్, చొప్పరి సంజీవ్, తాళ్లపల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి పరిరక్షణ కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో జరిగే యువ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం కోరారు.



శుక్రవారం సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో పని చేస్తున్న యువ కార్మికులను ఆయన కలిసి, అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో గనులు కొత్తవి రాక పోవడం వల్ల ఇంకో ఐదు సంవత్సరాలలో ఉన్న గనులు మూత పడుతాయని, సంస్థ మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు వస్తేనే సింగరేణి యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ఏరియా హాస్పిటల్ ఎఐటియుసి నాయకులు దాసరి అనిల్, సంతోష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటీన్‌ను సందర్శించిన నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

జిడికె 1వ ఇంక్లయిన్ క్యాంటీన్‌ను శుక్రవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు సందర్శించారు. జిడికె 1వ ఇంక్లయిన్



క్యాంటీన్‌లో గతంలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన రోటీ మేకర్ ప్రారంబించక పోవడం మూలంగా రోటీ మేకర్ మిషన్ వృథాగా పడి తుప్పు పట్టిన సందర్భంగా, వాటిని తిరిగి బాగు చేసి ప్రారంభించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 1 యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కోరిన మేరకు యాజమాన్యం తిరిగి రోటీ మేకర్‌ను సంబంధించిన కంపెనీతో మాట్లాడి బాగు చేసి ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మానాల శ్రీనివాస్, కలవేణి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి కూతురికి పుస్తె మట్టెలు అందజేత

**ప్రభాత వార్త ఎలిగేడు**



కరీంనగర్ డైరీ వారు ప్రవేశపెట్టిన కళ్యాణవంస్త పథకంలో భాగంగా శుక్రవారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన అమర గాని నారాయణ డైరీలో పాలు పోస్తుండడంతో ఈ కుమార్తె అమర గాని ప్రవళిక వివాహానికి డైరీ తరపున పుస్తె మట్టెలు అందజేశారు ఈ కార్యక్రమంలో డైరీ బోర్డు డైరెక్టర్ సుధాకర్ రావు పాలకేంద్రం చైర్మన్ లక్ష్మణరావు సూపర్వైజర్ కృష్ణ లతోపాటు పాలకేంద్రం సభ్యులు పాల్గొన్నారు

## రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

మాతా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో రేపు కాలనీలోని సిఇఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ప్రభుత్వం రైతులను పట్టించుకోవాలి

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి రైతులను పట్టించుకోవడం లేదనీ మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆన్నారు.శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గంలోని రూరల్ మండలం దుర్షేడు, ముగ్దుంపూర్, జూబ్లీ నగర్, నగునూరు, గ్రామాలలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్షెడ్, ముగ్ధంపూర్ గ్రామాలకు చెందిన రైతులు, వారి వరి ధాన్యాన్ని అధికారులు స్థానిక మిల్లులకు కేటాయించకుండా దూరంగా ఉన్న ప్రాంతాల్లో కేటాయించారని, తద్వారా రవాణా భారం పెరుగుతుందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి, సమస్యను వివరించగా వారు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన గోనె బాలరాజు అనే రైతు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమృద్ధిగా నీళ్లు వచ్చాయని ఈ ప్రభుత్వంలో చుక్క సాగునీరు లేక పంట ఎండిపోయిందని కన్నీటి పర్యంతమయ్యారు. రైతును ఓదార్చిన ఎమ్మెల్యే గంగుల త్వరలోనే చలో నారాయణపూర్ పేరుతో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వంపై పోరాటం చేసి కరీంనగర్ నియోజకవర్గానికి సాగునీటికి కొదవ లేకుండా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.ఏసంగి మొదట్లోనే సాగునీరు రావడం లేదని రైతులు నా దృష్టికి తీసుకవచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కాలువ ద్వారా నీళ్లు వదలకపోతే గేట్లు పగలగొడతానని చెప్పానని తద్వారా నీళ్లు వదిలారని గుర్తు చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు సంబంధించి, వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. సరిపడ గన్ని బ్యాగులు ఉన్నాయని అధికారులనడిగారు. ధాన్యం 12శాతం వరకు తేమ వచ్చిందని ఈ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.రాబోవు రోజుల్లో వడగండ్ల వర్షం పడే అవకాశం ఉన్నందున కల్లానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ఇప్పటికే రైతు బంధు, సాగునీరు, రుణమాఫీ లేక రైతులు హరిగోస పడుతున్నారని, ఒకవేళ మళ్లీ అకాల వర్షంతో ధాన్యం తడిస్తే రైతులు చాలా నష్టపోతారన్నారు. అందుకే వెంటవెంటనే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మార్చి రెండవ వారంలోనే కొనుగోళ్లను ప్రారంభించామని రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా, తడిసిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలుచేసి, మద్దతు ధర చెల్లించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటను మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకున్నారని తద్వారా రైతు నష్టపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం హయాంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని కానీ ఇప్పుడు 30 లక్షల కే పడిపోవడం ప్రభుత్వ నిరక్ష్యాన్లికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కరీంనగర్ ఫ్యాక్స్ ఛైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్షెడ్ ఫ్యాక్స్ ఛైర్మన్ తోట తిరుపతి, వైస్ ఛైర్మన్ గోనె నరసయ్య, మాజీ సర్పంచులు జక్కం నరసయ్య, దబ్బట రమణారెడ్డి, ఉప్పుల శ్రీధర్, రుద్ర రాము, మాజీ ఎంపీటీసీలు భోగ తిరుపతి, లింగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్,నాయకులు పాషా, భద్రయ్య, సాయిళ్ళ మహేందర్, ఎంపీడీవో సంజీవరావు, ఎంఎఓ బి. సత్యం, ఏఈఓలు స్వర్ణలత, జాఫర్ ఉల్లా ఖాన్, దుర్షెడ్ ఫ్యాక్స్ డైరెక్టర్లు కందుల రమేష్, దాడి లచ్చయ్య, కుంభం అంజలి, వేల్పుల రమేష్, మహేందర్, శంకరయ్య, నరసయ్య, పోచాలు, బిఆర్ఎస్ నాయకులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్....

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొడూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, నల్లగొండ, మక్తపల్లి,బాలయ్యపల్లి,పర్లపల్లి, మొగిలిపాలెం, నర్సింగాపూర్, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీ ్మనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, నోముల అనిల్,ఎలుక రాజు, గోదారి తిరుపతి, పొన్నాల చిరంజీవి, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్, చిట్టి బాబు, కె.సంపత్, జొన్నవగడ్డ లింగయ్య, చిరుతల శ్రీధర్, గట్టు మల్లేశం, దుబ్బాల నర్సయ్య, తూముల శ్రీనివాస్, ఎస్,తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# దళాలకు ధాన్యం విక్రయించి రైతులు మోసపోవద్దు..

## ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

*మానకొండూర్, ప్రభాత వార్త:*

రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్, రంగపేట, పచ్చునూరు, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లో ఐకెపి, మానకొండూరు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ ్మకిరణ్ తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుండి తాలు,తేమ,తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండవని , ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నదన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరి, మానకొండూర్ ఏఎంసి ఛైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ ఛైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మానకొండూరు సొసైటీ ఛైర్మన్ నల్ల గోవిందరెడ్డి, వైస్ ఛైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఏపీఎం సంపత్, సీసీ మురళి, జ్యోతి,కాటా శ్రీనివాస్, సులోచన, సిప కోట కవిత, వనిత, అరుణ, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, నాయకులు ఎస్ఎల్ గౌడ్,రేమిడి శ్రీనివాసరెడ్డి, రామిడి తిరుపతి,చర్లపల్లి నర్సయ్య గౌడ్,వాల అంజుత్ రావు,బోళ్ల మురళీధర్, బాపు, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, మాడ తిరుపతి రెడ్డి, కనుకం అశోక్, కోండ్ర సురేష్,దాసరి శంకర్,మడపు ప్రేమ్ కుమార్,బుర్ర శ్రీకాంత్, శ్రీధర్, ద్యావ శ్రీనివాస రెడ్డి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దళాలకు ధాన్యం విక్రయించి రైతులు మోసపోవద్దు..

## ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

*మానకొండూర్, ప్రభాత వార్త:*

రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్, రంగపేట, పచ్చునూరు, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లో ఐకెపి, మానకొండూరు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ ్మకిరణ్ తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుండి తాలు,తేమ,తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండవని , ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నదన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరి, మానకొండూర్ ఏఎంసి ఛైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ ఛైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మానకొండూరు సొసైటీ ఛైర్మన్ నల్ల గోవిందరెడ్డి, వైస్ ఛైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఏపీఎం సంపత్, సీసీ మురళి, జ్యోతి,కాటా శ్రీనివాస్, సులోచన, సిప కోట కవిత, వనిత, అరుణ, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, నాయకులు ఎస్ఎల్ గౌడ్,రేమిడి శ్రీనివాసరెడ్డి, రామిడి తిరుపతి,చర్లపల్లి నర్సయ్య గౌడ్,వాల అంజుత్ రావు,బోళ్ల మురళీధర్, బాపు, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, మాడ తిరుపతి రెడ్డి, కనుకం అశోక్, కోండ్ర సురేష్,దాసరి శంకర్,మడపు ప్రేమ్ కుమార్,బుర్ర శ్రీకాంత్, శ్రీధర్, ద్యావ శ్రీనివాస రెడ్డి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# వేసవి సెలవులు.. ఊరేలేతున్నారా..?

## తస్మాత్ జాగ్రత్త.. ఏసిపి శ్రీనివాస్‌జీ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

విద్యాసంవత్సరం ఈ నెల 23తో ముగుస్తున్నది. వేసవి సెలవులు వచ్చేసాయి.. సొంతుళ్లకు వెళ్తున్నారా..? తస్మాత్ జాగ్రత్త.. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో ఇండ్లకు తాళాలు వేసి వెళ్లేవారు, అలాగే బస్సుల్లో ప్రయాణించేవారు అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఊళ్లకు వెళ్లేవారు ఇంట్లోని విలువైన వస్తువులు



బంగారం, వెండి, డబ్బు, ఇతరత్ర విలువైన కాగితాలు, సంబంధిత వస్తువులు అందుబాటులో ఉన్న బ్యాంకు లాకర్‌లో భద్రపర్చుకోవాలని సురక్షితంగా వారి వెంట జాగ్రత్తగా తీసుకుని భద్రపర్చుకోవాలని ఏసిపి శ్రీనివాస్‌జీ సూచించారు. ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే ముందు ఆ వీధిలో ఉన్న చుట్టపక్కల ఉన్న నమ్మకస్తులకు సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళ్లాలని ఏసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. వేసవి కాలం దృష్ట్యా ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలు ఉంటాయని, అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఊళ్లకు వెళ్లిన వారు వారి వెంట ఉన్న పిల్లలను చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లకుండా వారిని నిలవరించాలని, అవసరమనుకుంటే వారి తండ్రులు, అన్నలు, ఇతర పెద్దలు వారి వెంట వెళ్లి ఈత కొలనులో నేర్పించాలే తప్ప.. పిల్లలను వదిలిపెట్టరాదని అన్నారు. ఎండలో తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా మద్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఇండ్ల నుండి బయటకు ఉండడమే ఆరోగ్యరిత్య క్షేమమన్నారు. అత్యవసరమనుకుంటేనే బయటకు రావాలని ఏసిపి శ్రీనివాస్‌జీ కోరారు.

# భూభారతి.. కొత్త ఆర్‌వోఆర్ చట్టంపై అవగాహన సదస్సు..

## రైతులు కదలిరండి.. తహసిల్దార్ కనకయ్య

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కొత్త ఆర్‌వోఆర్ 2025 చట్టంపై హుజురాబాద్ మండలంలోని అన్ని వర్గాల రైతాంగానికి భూ భారతిపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు శనివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జరిగే అవగాహన సదస్సుకు రైతులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలని హుజురాబాద్ తహసిల్దార్ కనకయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వం శాస్త్రీయ కోణంలో భూములు, యాజమాన్య హక్కులు అనేక సమస్యలను సుదీర్ఘంగా, సునిశితంగా భూ చట్టానికి లోబడి సంక్రమించే హక్కులపై సదస్సులో వివరిస్తారని రైతాంగం అధిక సంఖ్యలో తరలిరావాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేసారు.

# హమాలీ కూలీ రేట్ల పెంపు పై సమావేశం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో హమాలీలు బజార్, సిమెంట్, ఎరువులు, వరి ధాన్యం, మక్కలు, ఇనుము దిగుమతులు, ఎగుమతులకు సంబంధించి 20 శాతం పెంచుటకు పలు దఫాలుగా మండల వర్తక, వ్యాపారులు, రైతులు, హమాలీ సంఘం పెద్ద మనుషులు సిఐటియూ నాయకుల ఆధ్వర్యంలో ఇరువర్గాలకు ఆమోదయోగ్యంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల హమాలీ యూనియన్ అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్ లు శుక్రవారం తెలిపారు. ఈ ఒప్పందం రెండేళ్ల వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వర్తక సంఘం పెద్దలు రాజశేఖర్, రాంబాబు, శ్రీనివాస్, లక్ష్మయ్య, పున్నం మధుకర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, ఫరూఖ్, సదయ్య, హమాలీ నాయకులు మర్రి రవీందర్, మంత్రి రవీందర్, శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# దళిత నేత బత్తుల పాండు కు దక్కిన అరుదైన గౌరవం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

దళిత నేత బత్తుల పాండుకు రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రధానం చేయగా అరుదైన గౌరవం పొందారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని పలు సామాజిక ఉద్యమాలలో, దళిత బహుజన ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాలు నడిపించినందుకు అంబేద్కర్ ఆశయాలను



ముందుకు తీసుకెళ్ళినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో బత్తుల పాండు కి దళిత రత్న అవార్డు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. దానిని పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండుకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్, టిఎవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, పిఎవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు పూలల నరేష్, సీనియర్ నాయకులు పాతకాల సంపత్, పంబాల కులవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల కమలాకర్, సీనియర్ నాయకులు సుద్దాల వెంకన్న, బత్తుల రామకృష్ణ, గుంటి రాజు, గడ్డం భార్గవ్, బత్తుల రాజేందర్, రౌతు ప్రసన్న కుమార్, రఘు, అంబేద్కర్ సంఘం నాయకులు కోలుగురి రవీందర్, మోలుగురి రాజేందర్, శనిగరపు మధు, జుకంటి అజేందర్, ఆదర్శంటి శశి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లందకుంట ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కోరే కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్, వీణవంక ఎస్ఐ తోట తిరుపతి లను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం, మెమొంటో, కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు రామారావు తెలిపారు. అనంతరం రామారావు మాట్లాడుతూ 13 రోజుల పాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని, వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్, రవి కిరణ్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, చిరంజీవి, రామ్ రెడ్డి, నాగరాజు, లావణ్య, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రాజేందర్, మల్లేష్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# కొదురుపాక లో చలివేంద్రం ఏర్పాటు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో వేసవిలో ప్రజల దహర్తి తీర్చేందుకు కొదురుపాక బిసిఎంఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని




ఏర్పాటు చేశారు. కొదురుపాక స్వగ్రామానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ వైరాగ్యం రాజలింగం రీటా బహదూర్ షా దంపతులు కొదురుపాకలో నాలుగు సంవత్సరాల నుండి వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు కొదురుపాక అడ్డా రోడ్డు వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కొదురుపాక ఎక్స్ రోడ్డు వద్ద చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొదురుపాక యువత పాల్గొన్నారు.

# హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్ లను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సిటిజన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల




వెంకన్న, బిసి నాయకులు ఆలేటి రవీందర్, ఉప్పు శ్రీనివాస్, ఆకుల సదానందం, సొల్లు బాబు, తులసి లక్ష్మణమూర్తి, కరుణాకర్, అశోక్, మధు, పసుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని సిఎస్ఐ, హెబ్రోన్ చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం క్రైస్తవ మతస్థులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఏసు రత్నం మాట్లాడుతూ క్రైస్తవ మతం ప్రకారం ఈ రోజున యేసుని సిలువకు వేసిన రోజుగా జరుపుకుంటూ ఈ రోజు ఉపవాసం తీసుకొని మౌనవ్రతం పాటిస్తూ గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటున్నామని అన్నారు. గుడ్ అంటే మంచి అని, క్రీస్తు త్యాగం వల్ల ప్రపంచానికి ఇచ్చిన శాంతిని రక్షణ అనే అర్థములో ఈ శుక్రవారం పవిత్ర శుక్రవారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఫాస్టర్ రేట్ కమిటి సభ్యుడు మాదాస్ సునీల్, జోనాథన్, జయరాజ్, ప్రకాష్, రవీందర్, ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

**-సన్న వడ్లకు బోనస్ రాష్ట్రంలో తెలంగాణ టాప్**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గర్రెపల్లి, తొగర్రాయి, సుల్తానాబాద్ పరిధిలోని గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసన్నారు అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ లు శ్రీగిరి శ్రీనివాస్, సందీప్ రావు, కోట వీణ రాజమల్లారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, డిపిఎం నాగేశ్వర్ రావు, సింగిల్ విండో కార్యదర్శిలు బొంగోని శంకరయ్య గౌడ్, సంతోష్, నబోద్దీన్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



మే 20న జరుగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్ పిలుపునిచ్చారు. కాలనీలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 2 డివిజన్ కమిటీ సమావేశం కే.శారద అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను హరిస్తున్న సమయంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఎంతగానో ఉందన్నారు. ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల కార్మిక, ప్రజా,వ్యతిరేక విధానాలను దేశ వ్యాప్త సమ్మెతో తిప్పికొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బి.అశోక్, వి.రాజనర్సు, దుర్గం పోచయ్య, ములకల లింగయ్య, సల్ల లింగయ్య, అనసూర్య తదితరులున్నారు.


# రైతు రాజ్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**పాలకుర్తి మండలంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రైతు రాజ్యంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంతోపాటు బసంత్ నగర్, గుంటూరుపల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావు పల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కాన ్సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయడం జరుగుతుందని, కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ధాన్యాన్ని విక్రయించి, మద్ధతు ధర పొందాలని అన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితునికి అప్పగించిన పోలీసులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి స్టేషన్ పరిధిలో బాలరాజ్ పల్లి గ్రామానికి చెందిన నలిగేటి కొమురయ్య అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి శుక్రవారం జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేయనైనది.ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది.అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి.

# ఉద్యోగ భద్రతకై సదస్సును విజయవంతం చేయండి

గోదావరిఖని,ప్రభాతవార్త:

సింగరేణిలో యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో జరిగే యువ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిడికె 1వ ఇంక్లయిన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ ఇంకో ఐదు సంవత్సరాల్లో గనులు సింగరేణిలో బొగ్గు నిల్వలు పూర్తి అవుతున్నందున పాత గనులు ఒక్కటొక్కటిగా మూసి వేతకు గురయ్యే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కొత్త గనులు రావడం లేదని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో సింగరేణి సంస్థ మనుగడ కొనసాగాలంటే, యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండాలంటే భవిష్యత్తులో పోరాటాలు, ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈనెల 20న గోదావరిఖనిలో యువ కార్మికుల సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఎఐటియుసి పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేష్, నేరెళ్ళ తిరుపతి, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

# లయన్ డాక్టర్ సురభి శ్రీధర్‌కు పురస్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వెలుగు సామాజి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మానవత్వా సేవా పురస్కారం 2025 అందుకున్నారు. ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న సామాజిక సేవకులకు రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేశారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను సంస్థ ఫౌండర్ అండ్ క్చెర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్‌కు మానవత్వ పురస్కారాన్ని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ క్చెర్మన్ లయన్ డాక్టర్ కోడెల మంజూల, కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, గౌరవ సలహాదారులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్‌జిఓ కోశాధికారి డాక్టర్ కుమారస్వామి చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేశారు. సురభి శ్రీధర్‌కు పురస్కారం రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# బియ్యం అందించిన కొలుముల దామోదర్ ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల అబ్బాపూర్ గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన అరుకోల్ల లచ్చయ్య మరణించిగా వారి కుమారుడు అరుకొల్ల మహేష్ కు అబ్బాపూర్ గ్రామ ఫౌండేషన్ సభ్యులు కొమ్మ రాజేశం 50 కేజీల బియ్యం అందించడం జరిగింది.అబ్బాపూర్ గ్రామంలో దామోదర్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మ రాజేశం,జక్కనీ మల్లేశం,పెద్దిరెడ్డి కృష్ణ రెడ్డి,కత్తెర్ల కొమురయ్య,బోడిగే శ్రీనివాస్,అరుకొల్ల శ్రీనివాస్,అరుకోల్ల శరత్,అరుకొల్ల రాములు,స్వామి,అరుకొల్ల సంపత్‌తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో లబ్ధిదారుని ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జీర్ణించుకోలేక ప్రజలను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# క్రీడాకారులకు షూస్ పంపిణి

ఎస్ఐ.వంశీ కృష్ణ

**చొప్పదండి ప్రభాతవార్త,** గంగాధర మండలం కేంద్రంలో గంగాధర గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులకు 16 మంది కీ న్యాలకొండ ప్రవీణ్ రావు షూస్ స్పాన్సర్ చేశారు, క్రీడాకారులకు మరియు యువత కు ఎప్పుడు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని ప్రవీర్ రావు తెలిపారు . ఎస్ ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ యువత ఎప్పుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు మరియు క్రీడాలా వైపు ప్రయాణం చేయాలి అని తెలిపారు క్రీడాలతో యువత మానసికంగా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు జీవితం లో వ్యాయామం ఒక భాగంగా అలవాటుచేసుకోవాలి. ఈరోజుల్లో చెడు వేసానాలు వెళ్లకుండా ఉండాలి అంటే క్రీడాలా వైపు దృష్టి మల్చుకోవాలని కోరారు ఈరోజుల్లో డ్రగ్స్ గంజాయి యువత చాలా మంది బానిసలుగా మారుతున్నారు ఎస్ ఐ తెలిపారు. క్రీడాకారులకు షూస్ స్పాన్సర్స్ చేసిన ప్రవీర్ రావు కు ఎస్ ఐ ఇలాంటి మంచి కార్యక్రమాలు




ఎప్పుడు ముందు ఉండి యువత కు అండగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో యువనాయకుడు ఠాగూర్ ,మాజీ కొండగట్టు డైరెక్టర్ ఉప్పుల గంగన్న క్రీడాకారులు గంట విజయ్ ,కట్ల శ్రీనివాస్ ,గుజ్జెటి లవకుమార్ ,పులిచేర్ల శశి కిరణ్, ఉపేందర్,వివేక్, ప్రణయ్, నరేష్,రామకృష్ణ, మధుకర్, ప్రదీప్, సాయి చరణ్, అఖిరా నందన్,ఉదబావ్ ఠాగూర్,ప్రమోద్, సంతోష్, వెంకటేష్, మధు,వేణు,శ్రీకాంత్ ,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

*గంగాధర.. ప్రభాతవార్త*



గంగాధర మండలం ఉప్పరమల్లెల గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నాట్య కళామండలి ఆధ్వర్యంలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నాట్య కళామండలి సభ్యులు పేర్కొన్నారు ఈ నెల 19వ శనివారం రోజున రాత్రి 8 గంటలకు ఉప్పరమల్లెల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీమన్నారాయణ కలియుగ మున శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిగా అవతార్మెత్తి గురుబ్రహ్మగ అజ్ఞానులను జ్ఞానోపదేశం చేసి మానవులకు ఉద్ధరించిన మహానుభావుడి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ప్రదర్శిస్తున్నట్లు కళామండలి సభ్యులు పేర్కొన్నారు.మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై నాటక ప్రదర్శనను తిలకించవలసిందిగా కోరుచున్నారు ఈ కార్యక్రమంలో నాట్య కళామండలి సభ్యులు ఇమ్మడోజు శ్రీనివాస్. గోపాల్ చారి. మహేందర్. సంతోష్. వెంకట చారి. రమేష్ వెంకటస్వామి. పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుండగా శుక్రవారం అగ్నిమాపక అధికారి పి.పవన్ ఆధ్వర్యంలో సిబ్బంది చొప్పదని పట్టణంలోని పెట్రోల్ బంకులు యువకులకు రైస్ ఇండస్ట్రీ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎం.కిసాన్ డి .సాగర్ టి. సందీప్. కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీంఎఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుండెల్లి దేవేందర్, మద్దెల బాలనర్సవ్వ, పోచవ్వ, ఈరవేణి రాజవ్వలకు సీఎంఆర్ఎఫ్ కింద రూ. 1.50వేల చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చెక్కులను వారికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి మరియు మంత్రి వర్గం ఒక వైపు ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తూ, మరోవైపు అనారోగ్య రీత్యా ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలకు ఆసరగా ఆర్థికసహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ కోట లింగం, సోషల్ మీడియా శంకర్, నాయకులు ప్రసాద్‌రావు, జంగం రాజు, బంగ్ల రాజుగౌడ్, దేశెట్టి రాజశేఖర్, అక్కం నాంపెల్లి, పెద్దవేణి బాలయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నరు.

## విఠల్ శెట్టి మృతి తీరని లోటు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణములో గత 40 సంవత్సరాలుగా గణేష్ భవన్ ఉడిపి హోటల్ ను నిర్విరామంగా ప్రజల మన్నన లతో నిర్వహిస్తున్న హోటల్ అధినేత విఠల్ శెట్టి మరణం తీరని లోటని జగిత్యాల పట్టణ వాసులు పేర్కొన్నారు.అతని మృతి పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఉపాధ్యాయ సంఘ నాయకుడు అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, న్యాయవాది బుసారపు శ్రీనివాసు గౌడ్, ఎలుగందుల శేఖర్, గాజుల నగేష్, వాసాల వెంకటేశ్వర్లు, గంగిపెల్లి శేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## డిలీకలలో 184వ బిఓటి సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

డిల్లీలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ట్రస్టీ (బిఓటి) 184వ సమావేశం గురువారం జరిగిందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్మన్ విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిఎంఎస్ జాతీయ నాయకులు, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొన్నారని తెలిపారు. కనీస పెన్షన్‌ను రూ.5వేలకు పెంచాలని, ఎఫ్‌పిఎస్ 1971 ఫించన్‌దారులకు ప్రస్తుతం ఉన్న రూ.1000 కనీస పెన్షన్ ఇవ్వాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారని, దీంతో పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇటిఎఫ్ (ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్)లో పెట్టుబడుల శాతాన్ని 7 నుంచి 10 వరకు పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సిఎంపిఎఫ్ హెడ్ ఆఫీస్‌లో కూడా పెట్టుబడులను అజమాయిషీ చేసే యంత్రాంగం కూడా ఉండాలని సూచించారని తెలిపారు. నూటికి నూరు శాతం ఆన్ లైన్ పద్ధతి అమలు అయ్యేటట్లు చూడాలని కోరగా, వచ్చే మే నెలాఖరు వరకు పూర్తయ్యేటట్లు చూస్తామని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి చెప్పారని తెలిపారు. కోలిండియా నిర్ణయించినట్లు సింగరేణి యాజమాన్యం కూడా పెన్షన్ ఫండ్‌లో ప్రతి టన్ను బొగ్గు పైన రూ.20 జమా చేయాలని బోర్డు సభ్యులందరూ సూచించగా, సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ అంగీకరించారని తెలిపారు. ఈ సమావేశంలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, ఆర్థిక సలహాదారు నిరుపమ కొట్రు, డిడిజి సంతోష్, బిఎంఎస్ ప్రతినిధి, ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారని యాదగిరి సత్తయ్య తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని తుంగూరు ,చర్లపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రామచంద్ర రావు ప్రారంభించారు. రైతులందరూ తమ తమ ధాన్యాన్ని విక్రయించడానికి వ్యవసాయ కొనుగోలు కేంద్రాలను తొందరగా ప్రారంభించామని ప్రతి ఒక్కరూ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు మందాటి సాగర్, చెరుపురి సుభాష్ యాదవ్, చిగురు రాములు, వంగపల్లి కృష్ణారావు, పూడూరి పోషణ, సరదా లక్ష్మీ ృ, రాజు, నాయకులు గుడిసె జితేందర్, హర్ నాయక్ ,గంగాధర్, రైతులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సాయం కోసం పేదోడి ఎదురు చూపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రాగుల సంతోష్ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో కుటుంబ భారాన్ని మోసేందుకు చదువు మానేశాడు. వెల్డింగ్ షాపులో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ప్రతిరోజు మండల కేంద్రం నుండి బావుపేటకు వెళుతూ అక్కడే వెల్డింగ్ షాపులో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. పని చేస్తున్న క్రమంలో విధివక్రీకరించి గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒళ్ళంతా కాలి తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంతోష్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా, వైద్య ఖర్చుల నిమిత్తం 10 లక్షల రూపాయలు అవుతుందని డాక్టర్లు చెప్పారన్నారు. తన భర్తను రక్షి ంచుకునేందుకు ఆర్థిక సహాయం చేయాలని భార్య ఆపన్న హస్తం కోసం వేడుకుంటుంది. బాధితునికి కూతురు ఉంది.

## లోకరక్షకుడు ఏసుక్రీస్తు అందరిని రక్షించును

బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త,** లోక రక్షకుడిగా ఏసుప్రభు అందరిని రక్షి స్తాడని దైవజనులు బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హోలీ షాలోమ్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా దైవారాధన చేస్తూ ఆయన సందేశాన్ని ఇచ్చారు 2000 సంవత్సరాల క్రితం దేవుడు లోక రక్షకుడిగా మానవ రూపంలో అవతారం వ్యక్తి యేసు ప్రభువుగా మరియు లోకంలోని ఆసియా ఖండంలోని ఇశ్రాయేలు దేశంలో జన్మించారని తెలిపారు ప్రజలందరూ బేధాలు లేకుండా ఒకరినొకరు ప్రేమపూర్వకంగా కలిసి జీవించాలని కోరారు క్షమించే గుణమును కలిగి అందరూ శాంతి సమాధానమును కలిగి దైవభక్తి దైవభీతి కలిగి ఉండాలని వాక్యానించారు మరి యేసు క్రీస్తు మరణమును గెలిచి మూడో దినమున తిరిగి లేచిన తాను దైవమని నిరూపించారని తెలిపారు ఈ సందర్భంగా భక్తులకు ఆయన సందేశాన్ని అందించారు

## ఆకాష్ పబ్లిక్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు ఈమెరకు పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఒడ్నాల స్వప్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలను మెమెంటోలను బహుకరించి మాట్లాడారు విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో చేపట్టడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులు విద్యారంగంపై ఆసక్తిని చూపాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎలిగేటిసంజీవ్ కుమార్ పొన్నాల మహేందర్ ఒడ్నాల నవీన్ కుమార్ ట్రస్మా మాజీ కోశాధికారి కూర్మాచలం రత్నాకర్ పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# రాజ్యాంగా పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీం, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, అంబేద్కర్ ఆశయాల కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఎమ్మెల్యే గా వేములవాడ నియోజకవర్గన్ని ఆది శ్రీనివాస్ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణ, ప్యాక్స్ డైరెక్టర్ కేసిరెడ్డి నర్సా రెడ్డి, డిసిసి కార్యదర్శులు తర్రె లింగం, గడ్డం శ్రీనివాస్ నాయకులు ఎర్రం గంగానర్సయ్య, పల్లి గంగాధర్, ఇప్ప మహేష్, గండి అశోక్, ససుగుల గంగాధర్, అంబటి శ్రీధర్, అక్కినపెల్లి శ్రీనివాస్, నంద్యాడపు లక్ష్మీ నర్సయ్య,స్వర్గం పరందములు తదితరులుపాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్

రుద్రంగి ( చందుర్తి )ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని రుద్రంగి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి దర్శించుకుని పూజలు నిర్వ హించారు, మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి రావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడ్డం స్వామి రెడ్డి, తుమ్మనపల్లి నరేందర్, నారాయణ ఉన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ

రుద్రంగి ప్రభాతవార్త:

ఈనెల 27న ఛలో వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని రుద్రంగి మండల బి ఆర్ ఎస్ కార్యకర్తలకు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకో వాలని, బహిరంగ సభ వేదిక ద్వారా కెసిఆర్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. అనంతరం



మండల నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, కర్ణంత్తుల దేవేందర్, ఈర్లం రాజేశం, తలారి నర్సయ్య, కొదురుగంటి శ్యాం, గెంటె ప్రశాంత్, కాదాసు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. శుక్రవారం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## బీరప్ప జాతరను దర్శించుకున్న బిఆర్ఎస్ వేములవాడ ఇన్చార్జి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి బీరప్ప జాతరను శుక్రవారం బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా బీరప్ప జాతర నిర్వహకులు, గ్రామస్తులు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, మండల అధ్యక్షులు దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు కదిరే శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, వంశీ, మల్లేష్, గోపు పరశురాం, గంగాధర్, మందాల శ్రీనివాస్, శివతేజ, అశోక్ తదితరులున్నారు.

## నూతన నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఎఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీగా బొల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఎఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ డెలిగేట్ల సమావేశంలో బొల్లి శ్రీనివాస్ను అసిస్టెంట్ సెక్రటరీగా డెలిగేట్లు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి నాయకులు రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, సివిల్ డిపార్ట్మెంట్ ఎఐటియుసి నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, దొరగండ్ల మల్లయ్య తదితరులున్నారు.

## పాఠశాల భూమి కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మాణం

-ఓ మాజీ వార్డు సభ్యుడు నిర్వాకం

ప్రభాతవార్త ఎలిగేడు:



ప్రజలకు జవాబుదారితనం ఉండవలసిన ఓ మాజీ వార్డు సభ్యుడు ఎలిగేడు మండలం శివ పెల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల భూమిని కబ్జా చేసి పహరీగోడ నిర్మించుకున్నాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించవలసిన అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీగోడ నిర్మించుకొని ఏళ్ల గడుస్తున్న చూసి చూడనట్లు ఉండడంపై అనుమానాలు ఎక్కువవుతున్నాయి ఈ విషయమై పాఠశాల సిబ్బంది గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయిన చర్యలు తీసుకోలేదని విశ్వాసనీయ సమాచారం ఈ విషయమై తహసిల్దార్ బషీరుద్దీన్ ను వివరణ కోరగా పాఠశాల భూమికి హద్దులు నిర్ణయించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## నిరుపేద మహిళకు చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఓ నిరుపేద మహిళకు నీడ స్వచ్ఛంద సంస్థ, సహృదయ ఫౌండేషన్ యుఎస్ఎ చేయూతనందించాయి. గోదావరిఖని విఠల్ నగర్కు చెందిన ఎస్.రమ భర్త 6 సంవత్సరాల క్రితం మృతి చెందారు. ఇద్దరు పిల్లలతో ఒక రూమ్లో ఆమె నివసిస్తున్నారు. పాత గోడలు కావడంతో ఇంటి ముందరి గోడ, బాత్రూం కూడా కూలిపోయింది. ఆర్థిక పరిస్థితి బాగలేని వీరు నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ మహిళ పడుతున్న ఇబ్బందులను, వారి పరిస్థితిని తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ సహృదయ ఫౌండేషన్ యుఎస్ఎ ఫౌండర్ తడివాక బిందుకు తెలుపగా,!! బాత్రూం నిర్మాణానికి అవసరమైన సిమెంట్, పైపులు, లేబర్ ఛార్జీలను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సూర్య దేవర జ్యోతి, భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు నసీమా తదితరులున్నారు.

## చందుర్తి మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు


చందుర్తి,ఏప్రిల్ 18: ప్రభాతవార్త:



క్రైస్తవులు అత్యంత పవిత్రమైన పండుగలో గుడ్ ఫ్రైడే ఒకటి. ఈ పండుగ సందర్భంగా శుక్రవారం చందుర్తి కేంద్రంతో పాటు మూడపల్లి, మర్రిగడ్డ,మల్యాల, లింగంపేట,ఎన్గల్ ప్రార్థన మందిరాల్లో యేసు ప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా చేసుకున్నారు.ప్రార్థన మందిరాల్లో దైవ సేవకులు క్రీస్తు మరణ అంశాలను ఉపదేశించారు.పాప విముక్తి కోసం సిలువలో ప్రాణ త్యాగం చేశారని వివరించారు, ఈ కార్యక్రమంలో ఫాస్టర్ లు గోలి నరసింహారెడ్డి,గోలి అరుణ్ దాస్,ప్రకాష్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో పలువురు బాధితుల కుటుంబాలను బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు శుక్రవారం పరామర్శించారు. కొండాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి లక్ష్మారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన సిరం ప్రశాంత్ గుండె పోటుతో మృతి చెందగా, సుద్దాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నీరటి రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన ఎల్లంకి ప్రసాద్ గుండె పోటుతో మృతి చెందగా, వారి కుటుంబాలను ఆయన పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, మండల అధ్యక్షులు దేవయ్య, సీనియర్ నాయకులు చంద్రయ్య గౌడ్, మంతెన సంతోష్, వంశీ, మల్లేష్, గోపు పరశురాం, గంగాధర్, కాశవేని మహేష్, ప్రవీణ్, సుమన్, మండల శ్రీనివాస్, గెంట శ్రీనివాస్, శివతేజ తదితరులున్నారు.

# ప్రేమ.. సహనం.. శాంతికి నిర్వచనం క్రీస్తు

**- మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం**

**- పాస్టర్ దూడ మహేష్**

మంథని రూరల్, ప్రభాతవార్త:



ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని పాస్టర్ దూడ మహేష్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలనీ గల సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని, మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహ నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబంధించిన విద్యను క్రిస్టోలోజి అని పిలుస్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొల మానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించకముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగు ణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందిం చారు.. ప్రతి మనిషి పరోపకార గుణం అలవరుచుకోకపోతే జీవితానికి అర్థం ఉండ దన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానించారు. అనంతరం శ్రీపాద కాలనీ చర్చి నుండి అంబేద్కర్ చౌక్ వరకు సిలువ ధ్యాన సువార్త ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల సామ్యూల్, గద్దల రాజేష్, కాంపెల్లి దాస్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందె రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత పద్మజ ప్రేమాలత తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## కృష్ణవేణిలో గ్రాడ్యుయేషన్ డే

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటనరీ కాలని లోని హిల్‌పోర్ట్ హై స్కూల్ ఆవరణ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎస్ కేజీ,5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ( స్నాతకోత్సవ వేడుకలు ) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.లీడ్ ఆధ్వర్యంలో జరిగిన ఛాంపియన్ షిప్ కార్యక్రమం లో కృష్ణవేణి పాఠశాల నుండి 550 మంది పాల్గొనగా అందులో 527 మంది రెండో రౌండ్ కి ఎంపిక అయ్యారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు సౌత్ ఇండియా జోనల్ స్థాయిలో 2వ, 4వ, 5వ ర్యాంకులు ప్రజ్ఞ, శాన్వి, రిషి నందన లు ఎంపిక కావడం విశేషం. ఇట్టి విద్యార్థులను శుక్రవారం రోజు సన్మానించి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో రైతుకు ఏ ఇబ్బంది లేకుండా సేకరణ చేపడతాం

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన**

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్, ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగో ళ్లు చేపడతామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంకటాపూర్, అడవిసోమన్ పల్లి, ఖాన్ సాయి పేట్, సిరిపురం, గుంజపడుగు, నాగారం, కన్నాల, విలోచవరం, సూరయ్యపల్లి, కాకర్లపల్లి వరి ధాన్యం కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆరెంద కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ గడ్డం పోచం, మల్లారం కేంద్రాన్ని డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, స్వర్ణపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ సిరిమూర్తి ఓదెలు, నాగేపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్రంలోనే అధిక మొత్తంలో ధాన్యం సేకరిస్తామని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ రైతుల నుంచి సేకరణ చేపడతామని అన్నారు. రైతులు వరి ధాన్యం కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ మొండయ్య, ఉడుత మాధవిపర్వతాలు యాదవ్,



దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు ఊట్ల అనిల్, మానేం సత్యనారాయణ, కొండ మహేందర్, జనగామ సడువలి, కొటారి బాపు,మండపు మధు, కుడుధుల కోటయ్య, సత్యనారాయణ, మహదేవ్, మాసిరెడ్డి రాజిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, గూడెపు శ్రీనివాస్, తాళ్ళ సత్యనారాయణ, మహేందర్, బెజ్జెంకి మల్లయ్య, ,బొమ్మ సత్తయ్య, రమేష్,సంఘ సెక్రటరీ మామిడాల ఆశోక్ కుమార్,పెద్ద సంఖ్యలో రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని సంక్షేమాధికారితో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో సంక్షేమ కార్యక్రమాలపై శుక్రవారం జి.యం. కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావే శానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనే జర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతులు, క్రమశిక్షణా చర్యలు లాంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు అందించారు. తదుపరి జి.యం. మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన వెంటనే తగినచర్యలు తీసుకోవాల న్నారు. ముఖ్యంగా టర్మినల్ బెనిఫిట్స్ చెల్లిం పులు, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో జాప్యం కాకుండా చూడాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులకు అమలు చేస్తున్న వైద్యసేవల పథకానికి సంబంధించి విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పించి దరఖాస్తులు అందజేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల సంక్షేమాధికారులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. గ్రాట్యుటీ, సి.ఎం. పి.ఎఫ్. నామినేషన్ పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఉద్యోగుల సర్వీసు విష యాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు.ఈ సమావేశంలో ఎస్వోటు జియం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్.వి.ఫాటింగ్, పర్సనల్ విభాగాధి పతి బి.సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, యం.డి.మతీన్ హుస్సేన్, పి.రాజేశం, ఎల్. రవిచంద్ర, సురేష్, కార్యాలయ సిబ్బంది రాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 పరిధిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ కింద 10 మంది డిపెండెంట్లకు యాజమాన్యం ద్వారా జారీ అయిన కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిఎం బి.వెంకటయ్య శుక్రవారం అందజేశారు. ఇందులో ఒక మహిళ ఉన్నట్లు తెలిపారు. వీరికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సింగరేణి పురోభివృద్ధికి యువ కార్మికుడు కృషి చేయాలని, సీనియర్‌ల వద్ద వృత్తి నైపుణ్యాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, వకీలుపల్లి గని ఏజంట్ ఎ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ తదితరులున్నారు.



## నేడు కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.:

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, జిల్లెలపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఎపిఎం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు సకాలంలో పాల్గొనాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని లక్కారం, అడవీ శ్రీరాంపూర్ విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో నేడు మధ్యాహ్నం 4గంటల నుంచి 5.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ముత్తారం ఎఇ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రాల అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాల నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని కోరారు.

## మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

ప్రభాతవార్త ఎలిగేడు:

త్యాగానికి ప్రతిరూపమైన గుడ్ ఫ్రైడే వేడుకల్ని శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు ప్రేమ దయ నీతివంతంగా జీవించాలన్న ఏసుక్రీస్తు బోధనలను మననం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు

## టాటా ఎస్, ట్రాలీ ఆటో ఢీ

ప్రబాతవార్త-కోనరావుపేట:

కోనరావుపేట మండలం నిజామాబాద్ లో ప్రధాన రహదారిపై రెండు వాహనాలు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... బావుసాయిపేట గ్రామానికి చెందిన మాసం సుదర్శన్ కొలనూర్ లోని అత్తగారింటి వద్ద నే నివాసముంటున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి తన టాటా ఏస్ వాహనంలో బావుసాయిపేటకు వెలుతున్నాడు.మండల కేంద్రానికి చెందిన చెక్కపెల్లి శ్రీనివాస్ హెచ్ పీ గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసేందుకు కోనరావుపేట నుండి ధర్మారం వైపు వస్తుండగా నిజామాబాద్ ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ఘటనలో శ్రీనివాస్ తో పాటు చిన్నారి మాసం లాస్య లకు కాలు విరిగాయి. మాసం శిల్ప కు తీవ్ర గాయాలు కాగా సుదర్శన్ కు స్వల్ప గాయాలయ్యాయి.గాయాలైన వారిని స్థానికులు అంబులెన్స్ లో సిరిసిల్ల ఏరియా హాస్పటల్ కు తరలించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

ప్రభాతవార్త, పెగడపల్లి:



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క రైతు కు, పేదవాడికి న్యాయం చేయలేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ భవనంలో శుక్రవారం నూతన మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులుగా సురకంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లు గా శ్రీరామ్ అంజయ్య, అడప తిరుపతి, దెసెట్టి లక్ష్మి రాజం, చాట్ల విజయభాస్కర్, తౌటు లావణ్య, అజ్మీర అంజయ్య, మన్నె గంగరాజం, లింగంపల్లి మహేష్, బాలసాని శ్రీనివాస్, సంకిటి శ్రీకాంత్ రెడ్డి, చెట్ల కిషన్, మేకల మల్లయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తున్నామని, నియోజక వర్గంలోని అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తానని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజల మద్దతుతో గెలిచిన తమ ప్రభుత్వాన్ని ఫామ్ హౌస్ లో కూర్చొని పడగొడుతామంటే కుదరదని ,ప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికి లేదన్నా రు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో తమ వాటా ఉందంటు మాట్లాడుతున్న బీజేపీ నాయకులు పక్కన ఉన్న మహారాష్ట్ర లో సన్న బియ్యం పంపిణీ చేసి ఇక్కడ తమ వాటా గురించి మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు గజ్జల స్వామి, తాటిపర్తి శోభారాణి, మాజీ జెడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు, సింగిల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, ఓరగల శ్రీనివాస్, కడారి తిరుపతి, పూసల తిరుపతి, తోట మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నిశాంత్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, తడగొండ రాజు, దీకొండ మహేందర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## సహకార సంఘ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

వెల్గటూర్-ప్రభాతవార్త:



వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సహకార సంఘ భవనాన్ని శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించినారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా డిపాజిట్స్ సేకరించి అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు, త్వరలోనే రుణమాఫీ కాని వారికి కూడా రుణమాఫీ వస్తుందని అన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సకాలంలో వడ్ల సెంటర్లలో కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గోలి రత్నాకర్, స్టాఫ్ సంతోష్ అనిల్ పూర్ణచంద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసం అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రజల సౌకర్యం కోసం స్వచ్ఛందంగా అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంథనికి చెందిన సీతారామ సేవాసదన్ వారి సౌజన్యంతో స్థానిక బ్రాహ్మణ సంఘం, గాయత్రి నిత్య అన్నదాన సత్రం, అన్నపూర్ణ సేవా సమితి ల సంయుక్త నిర్వహణలో ధర్మపురి పట్టణ ప్రజల సౌకర్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలు ఎంతో విలువైనయని, ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం, కార్యక్రమంలో తను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను అధికారులు, అర్చకులు భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని, భక్తులకు అనుగుణంగా దేవాలయం బయట కళ్యాణాన్ని నిర్వహించడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. మురుగునీరు గోదావరిలో కలవకుండా చర్యలు తీసుకుంటామని, భక్తుల సౌకర్యం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం



అధ్యక్షుడు ఇందారపు రామన్న, గాయత్రి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు కొరిడె దత్తాత్రి, అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు పెద్దంబట్ల నరేందర్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తమ్మ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ గాయకునికి పిఎస్ఆర్ ఘన సన్మానం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో ప్రముఖ జానపద గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి ఎంపిపి,( పి ఎస్ ఆర్) పొనుగోటి శ్రీనివాస రావును మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,గోదావరి పై గానం కార్యక్రమంలో భాగంగా గోదావరి నది విశిష్టత,వైభవం సాంస్కృతిక సారథ్యం నేపథ్యంలో పాట కోసం,ఇక్కడికి రావడం జరిగిందని, తెలిపారు అనంతరం మిట్టపల్లిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ ప్రముఖ జానపద గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలవగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి రచనలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గాజుల రవికుమార్, నాయకులు రావు సుగ్రీవ రావు, రా రైస్ మిల్ జిల్లా అధ్యక్షులు నూనె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి, జక్కుల రవి, సంగ రమేష్ రామగిరి మల్లేశం, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. మండలంలోని జైన గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆరెపల్లి , మద్దిడి దొంతపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, దళారులను నమ్మి మోసపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జైన సహకార సంఘం అధ్యక్షులు సొల్ల నరేష్, సహకార సంఘం సీఈఓ సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుముల లక్ష్మణ్ , సహకార సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నది తీరాన గల శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు, వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పక్షాన అమ్మవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. సాయంత్రం వేళలో అమ్మవారిని రథంపై ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి దర్శిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీం దర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

గొల్లపల్లి ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సం దర్భంగా ఈ నెల 27 న వరంగల్ లోని ఎల్కతుర్తి లో లక్షలాది మంది తో నిర్వహించే రజతోత్సవ సభ చలో వరంగల్ పోస్టర్‌ను శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ చారిత్రాత్మక రజతోత్సవ సభకు ప్రజలంతా భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన కెసిఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు మ్యాకల లింగారెడ్డి, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు సామల వీరాస్వామి, దావుల రాకేష్, బోజనపు శ్రీనివాస్, ఏరవేణి కన్ను, ముదాం సురేష్, తాండ్ర కిరణ్, సందవేణి సతీష్, చెవులమద్ది సంతోష్ , బొంద్ల నాగరాజు, జనుప లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## ఆకాశంలో మబ్బులు ఆందోళన లో రైతులు

గొల్లపల్లి ప్రభాతవార్త :

పొలాలు కోతలు మొదలై పంట చేతికందే సమయంలో ఒక వైపు ఎండ తీవ్రంగా కొడుతుండగానే ఆకస్మాత్తుగా వాతావరణం చల్లబడి ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో వర్షం కురిస్తే పంటలు నష్టపోతామేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు పొలాలు కోతలు ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు రెండు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వేసవిలో ఒక వైపు ఎండలు దంచి కొడుతుండగా శుక్రవారం రోజు ఆకస్మాత్తుగా వాతావరణం చల్లబడి గాలి దుమారం వచ్చి మబ్బులు కమ్ముకోవటంతో రైతు లు కల్లాల్లోని ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతు లు ధాన్యం రాశులపై కవర్లు కప్పుతున్నారు. గొల్లపల్లి మండలంలో సుమారు ఇరవై వేల ఎకరాల్లో వరి సాగయింది మండలంలో గొల్లపల్లి, చందోలి ప్రాథమిక వ్యవసాయ సంఘం , మరియు ఐకెపి



ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇంకా కొన్ని పొలాలు కోతలకు రావడంతో వాతావరణం లో చోటు చేసుకున్న మార్పులతో మబ్బులను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు అయితే రాత్రి వరకు ఎలాంటి వర్షపు జాడలు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**-గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం**
**-కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, లంబాడీ తండా, నాంసానిపల్లి, ఓదెల మరియు జీలకుంట గ్రామాలలో సింగిల్ విండో మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్మిన ధాన్యాన్ని రైస్ మిల్లుల ద్వారా ధాన్యా కటింగ్ ల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా తీసుకోవడం జరుగుతుందని ఏ కొనుగోలు కేంద్రంలోనైనా ధాన్యాన్ని కటింగ్ చేస్తే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే విజయ రమణారావు రైతులకు తెలిపారు అదేవిధంగా రైతులు పండించిన సన్న రకాలకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతి రెడ్డి విజేందర్రెడ్డి గుండేటి మధు ఢిల్లీ శంకర్ పచ్చిమట్ల శ్రీనివాస్ బైరి రవి



వంగ రాయమల్లు దొడ్డ శంకర్ కు్నచ మల్లయ్య తీర్థాల రాజారామ్ క్యాతం వెంకన్న రెడ్డి రజినీకాంత్ మీనుగు సంతోష్ రాచర్ల రాకేష్ గుగులోత్ నిమ్మ తీర్థాల వీరయ్య గడి గోప్పుల సంతోష్ కొండ్ర లక్ష్మణ్ రేగుల సదానందం అసంశెట్టి కృష్ణ రాచర్ల ఓదెలు డైరక్టర్లు గూగుల్ పర్ష కట్కూరి సమ్మిరెడ్డి రాపర్తి మల్లేశం ముంజల రాజేశం ఇరవేణి శంకర్ ఈర వేణి కొమురయ్య మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఏపీఎం లతమంగేశ్వరి జిల్లా అధికారులు రైతులు, హమాలీలు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో వడగళ్ల బీభత్సం

**-ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు-కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన ధాన్యపు రాశులు-దాదాపు వంద ఎకరాల్లో పంట నష్టం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:





అకాల వర్షంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యం కళ్ల ఎదుట చేతికందకుండా పోవడంతో పలువురు రైలులు దిగాలు చెందుతున్నారు. గంభీరావుపేట మండలంలో శుక్రవారం ఈదురుగాలులు, రాళ్లవాన బీభత్సం సృష్టించింది. మండల పరిధిలోని కొత్తపల్లి, రాజుపేటలో ఈదురు గాలులతో కురిసిన వడగళ్ల వానతో చేతికి వచ్చిన పంట పొలాలు చేజారిపోయాయి. కోతకు వచ్చే సమయంలో వందల ఎకరాల్లో రాళ్లవాన కురియడం ప్రాంత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దాదాపు వంద ఎకరాల పంట పొలాలు రాళ్లవానకు వరిధాన్యం కొట్టుకపోయింది. భారిగా వీచిన ఈదురు గాలులకు నర్మాల, ముచ్చర్ల ప్రధాన రహదారిలో చెట్లు నేలకొరిగాయి. మామిడి కాయలు నేలరాలాయి. మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయి మండల పరిధిలో రాజుపేట కొనుగోలు కేంద్రానికి విక్రయించడానికి రైతులు తీసుకవచ్చిన ధాన్యపు రాశులు తడిసి ముద్దయ్యాయి. ధాన్యపు రాశుల చుట్టు నీరు ఏరులై పారింది. పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. వడగళ్ల వర్షానికి రాలి కొట్టుకపోయిన ధాన్యాన్ని చూసి పలువురు రైతులు కన్నీరుకార్చారు. వడగళ్ల వర్షాం మూలంగా జరిగిన పంట నష్టానికి ప్రభుత్వ పరంగా ఆర్థికసహాయం అందించాలని ప్రాంత రైతులు కోరుతున్నారు. ఆకాశం మబ్బులు పండుతుండి ఎప్పుడు వర్షం కురుస్తుందో తెలియని పరిస్థితి నెలకొని ఉండడంతో అనునిత్యం రైతులు తీవ్ర ఆందోశనకు చెందుతున్నారు. పూర్తి స్థాయిలో పంటలు చేతికి వచ్చి విక్రయించే వరకు వరుణదేవుడు కరుణించాలని ప్రాంత రైతులు దేవున్ని ప్రార్థిస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోనిరుక్మాపూర్, కొలిమికుంట, రాగంపేట, అర్నకొండ, చొప్పదండి, భూపాల పట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. నిర్వాహకులు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాలు తప్ప పేరుతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఎటువంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తూ రైతుల్లో భరోసా కల్పిస్తున్నామని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముమ్మాటికి రైతు పక్షపాత ధోరణిలో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అనంతరం వెదురుగట్టలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ఎండగట్టారు. హోం మంత్రి అమిత్ షా సహా బిజెపి పెద్దలు రాజ్యాంగంపైన చేస్తున్న మూకుమ్మడి దాడిని ప్రతీ భారతీయుడు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు తిరుపతి గౌడ్ నాయకులు పురం రాజేశం మావురం రాములు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్దలతో
# చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రార్దనలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



క్రైస్తవ సొదరులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్దలతో గుడ్ ఫ్రైడే కార్యక్రమాలను హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలలోని ఆయా చర్చిలలో భక్తిశ్రద్దలతో ప్రార్థనలు చేసారు. ఈ సందర్బంగా చర్చిలలో ఫాదర్స్ ఆశేశంగా తరలివచ్చిన సొదరులను ఉద్దేశించి, ఈ పవిత్ర రోజున యేసుక్రిస్తు లోక కళ్యాణం కోసం చేసిన ప్రాణ త్యాగాన్ని ఫాస్టర్స్ గుర్తు చేసారు. యేసుక్రిస్తులోని దయ, కరుణ, క్షమాపణ వంటి సద్గుణాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసారు. తన శరీరంలోకి మేకులు దించిన సైతం యేసుక్రిస్తు శాంతిని ప్రపంచానికి బోదించాడని, చర్చిలలో ఫాదర్స్ గుర్తు చేసారు. ప్రతియేట ఏప్రిల్ మాసంలో గుడ్‌ఫ్రైడే ఎందుకు జరుపుకుంటారో..? ఫాస్టర్స్ చర్చిలలో వివరించారు. యేసుక్రిస్తు శిలువపై మరణించారని, క్రైస్తవులు విశ్వసిస్తారు. యేసుక్రిస్తు శిలువపై వేలాడి ఉండగా, ఆయన చివరి సారిగా మాట్లాడిన ఏడు మాటలను గుడ్‌ఫ్రైడే సందర్బంగా చర్చిలలో ఫాస్టర్లు గుర్తు చేసుకుని, ప్రత్యేక ప్రార్థనలు చేసారు. క్రీస్తు తన భూమిపై బ్రతికి ఉన్న రోజులో ఎన్నో బోదనలు చేసారని, అందులో ముఖ్యమైనది, తమ పొరుగు వారిని బోదించి, వారి తప్పులను క్షమించాలని, ఆయన అన్న విషయాలను గుర్తు చేసారు. దీన్నే క్రైస్తవులు అనుసరిస్తూ ఉంటారని, ఫాస్టర్స్ వెల్లడించారు. ప్రతి మానవునిలో ప్రేమ, సహనం, శాంతి, క్షమ ఈ నాలుగు గుణాలే క్రీస్తు చూపిన మార్గాలు, ఈ మార్గాలు అనుసరించడమే క్రీస్తు పట్ల మనం చేపే నిజమైన భక్తి అని ఫాస్టర్లు వివరించారు. మానవాళి సంక్షేమం కోసం ఈ గుడ్ ఫ్రైడే నాడు యేసుక్రిస్తు యొక్క సద్గుణాలను బోదిస్తారన్నారు. ఆకాలంలో అది నచ్చని అప్పటి రాజులు క్రీస్తును శిలువ వేస్తారని, ఆ రోజుల్లో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే జరుపుకుంటారని, నల్లని దుస్తులు ధరించి, తమ పాపాలకు యేసు ప్రభువును క్షమాపణ అడుగుతారు. ఇది జరిగిన మూడోవ రోజున యేసుక్రిస్త మళ్లి జన్మిస్తాడనే నమ్మకంతో క్రైస్తవులు ఈస్టర్ డే జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు జకేరియా, ఆనందం, సునీల్, జాన్, సాల్మన్, జాషువా, విక్రమ్, దయాసాగర్, భాస్కర్, కృపాకర్‌లతో పాటు వందలాది మంది క్రైస్తవులు ప్రార్ధనలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే సంజయ్**

మల్లాపూర్, ప్రభాతవార్త:



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్, రత్నపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారబించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతుధర అందేవిధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యం. దేవరాజ్, సి.సి. లక్ష్మీ ్మరాజం, వి.ఓ.ఏ.లు స్వప్న, శివకుమార్, కొనుగోలు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు